షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 19 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 19 October 2024 PAGES : 8 PRICE : 5/-

# ఇవి అమలైతే మనమే నెంబర్ వన్



- ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించను...
- అది నా విధానం కాదు.. చంద్రబాబు హాట్ కామెంట్స్
- అలా చేస్తే వారికీ మనకీ తేడా ఉండదు: సీఎం చంద్రబాబు
- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కీలక సమావేశం
- హాజరైన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు
- పార్టీ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు
- ఇలాంటి పరిస్థితులను గతంలో ఎప్పుడూ చూడలేదు
- పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాలని స్పష్టీకరణ
- కార్యకర్త తప్పు చేసినా ఆ ప్రభావం సీఎంపైనా, పార్టీపైనా పడుతుంది

**అమరావతి**

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇంఛార్జులు, ముఖ్య నేతలతో పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఇవాళ సమావేశమయ్యారు. వివిధ అంశాలపై నేతలకు దిశనిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మట్లాడుతూ... 125 రోజుల పాలనలో మనం చేసిన మంచి పనులు సమీక్షించుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్లాస్ తీసుకున్నారు. ఏ ఒక్క ఎమ్మెల్యే వల్ల పార్టీకి, తనకు చెడ్డపేరు వస్తే సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ఈ విషయంలో నేతలకు స్పష్టత ఉండాలని మందలించారు. పార్టీ నేతలు ఎమ్మెల్యేలు, ఎంపీలను గౌరవించాలని అన్నారు. ఈరోజు(శుక్రవారం) తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... ఎంపీలు, ఎమ్మెల్యేలను కలుపుకుని పోవాలని అన్నారు. కొంత మంది ఎమ్మెల్యేలు కేడర్?ను పట్టించుకోవడం - మిగతా3లో



## రెడ్ బుక్ పేరు చెబితే జగన్‌కు భయమెందుకు?

- పరువునష్టం కేసు గెలుస్తామని ఆశిస్తున్నా
- మంత్రి నారా లోకేశ్
- సాక్షి మీడియాపై లోకేశ్ పరువునష్టం కేసు
- విశాఖ కోర్టుకు హాజరైన లోకేశ్
- విచారణ అనంతరం మీడియా సమావేశం
- "జగన్ చేసిన లిక్కర్ స్కాంపై విచారణ జరుగుతుంది
- విచారణ పూర్తయితే లిక్కర్ స్కాంలో ఉన్న అందరిపైనా చర్యలు ఉంటాయి
- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు

**విశాఖ**

సాక్షి మీడియాపై పరువునష్టం దావా కేసుకు సంబంధించి మంత్రి నారా లోకేశ్ ఇవాళ విశాఖ కోర్టులో హాజరయ్యారు. కోర్టు విచారణ అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు. పరువునష్టం కేసు గెలుస్తామని - మిగతా3లో

## తక్కువ ధరకే వంట నూనె

విజయవాడ వంట నూనె దిగుమతిదారులతో మంత్రి నాదెండ్ల సమావేశం

కూటమి ప్రభుత్వం ప్రజలకు భారీ ఊరట కలిగించిందన్న నాదెండ్ల

ప్రజల నుంచి సబ్సిడీ వంట నూనెకు ఆదరణ పెరుగుతోందని వెల్లడి

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ఆదేశాలు



**అమరావతి**

సబ్సిడీ సరుకులను అందజేయడానికి సహకరించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. ఇవాళ(శుక్రవారం) సివిల్ సప్లయ్స్ భవనంలో వంటనూనె దిగుమతిదారులు, కందిపప్పు సరఫరాదారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం భారీ ఊరట కల్పించిందని అన్నారు. పెరిగిన ధరల నుంచి ప్రజలను కాపాడేందుకు తక్కువ ధరకే వంట నూనెను అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగా పామాయిల్ లీటరు రూ. 110. సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 124 ధరల్లో - మిగతా3లో



## బర్మా కాందిశీకుల భూములు అన్యాక్రాంతం

- వాటిని రక్షించి న్యాయం చేయాలి
- కాంట్రాక్ట్ ఆర్టీసీ డ్రైవర్లను రెగ్యులరైజ్ చేయండి
- విశాఖలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్‌కు పలువురి వేడుకోలు

**విశాఖపట్నం**

బర్మా కాందిశీకుల భూములు అన్యాక్రాంతం చేస్తున్న వారు, అందుకు మద్దతిస్తున్న వారిపై చర్యలు తీసుకుని, తమకు ఆయా భూముల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని బర్మా ఆంధ్రా కాందిశీకుల కేంద్ర సంఘం ప్రతినిధులు శుక్రవారం మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. బర్మా కాందిశీకులు, వారి - మిగతా3లో

## న్యాయం గెలిచిందంట... మరి వీటి సంగతేంటి?



- స్కిల్ స్కామ్‌లో చంద్రబాబకు క్లీన్ చిట్ ఏదీ?
- ఈడీ రిలీజ్ చేసిన ప్రెస్‌నోట్‌లో ఆ విషయం ఎక్కడుంది
- కప్పం కట్టందే పనులు జరగడంలేదు.. – ప్రతి పనికీ ఓ రేటు
- కూటమి నేతలు ఇసుక, మద్యాన్ని దోచుకుంటున్నారు
- రూ. 10 వేలు జీతమని చెప్పి వాలంటీర్లకు మోసం
- ప్రశ్నించే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు
- మీడియా సమావేశంలో మాజీ సీఎం వైఎస్ జగన్
- చంద్రబాబుపై జగన్ విమర్శనాస్త్రాలు

**అమరావతి**

"నిజం నిలిచిందంట... న్యాయం గెలిచిందంట... స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అక్రమ కేసు పెట్టిన జగన్‌కి చెంపపెట్టులా, చంద్రబాబు గారికి ఎటువంటి సంబంధం లేదని ఈడీ క్లీన్ చిట్ ఇచ్చిందని ఆ ట్వీట్ లో రాసుకున్నారు. నిజంగా ఏమైనా బుద్ధి, జ్ఞానం ఉన్నాయా? మనుషులను ఏమనుకుంటున్నాడు? మనుషులకు చదువు రాదనుకుంటాడా? మనుషులు చదవలేరనుకుంటాడా? మనుషులకు అసలేమీ తెలియదనుకుంటాడా? ఎంత ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 మీడియా సామ్రాజ్యం ఆయనకు ఉంటే మాత్రం, ఎంతగా గోబెల్స్ ప్రచారం చేయగలనన్న అతి విశ్వాసం ఆయనకు ఉంటే మాత్రం... ఈ మాదిరిగా వక్రీకరించడం అన్నది ఎవరు చేయగలుగుతారు? స్కిల్ డెవలప్ మెంట్ కేసులో నిందితుల ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తే, దీనికి సమాధానం ఏంటంటే చెప్పడు. సోషల్ మీడియాలో మాత్రం తనకు నచ్చినట్టుగా రాసుకుంటాడు... దీనికి ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 వత్తాసు పలుకుతాయి. చంద్రబాబు ఎందుకు ఈ విధంగా అబద్ధాలకు రెక్కలు - మిగతా3లో



## శిక్షించినా బాల్య వివాహాలు ఆగడంలేదు

- కమ్యూనిటీలో మార్పు రావాలి: సుప్రీంకోర్టు
- బాల్య వివాహాల కట్టడికి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు
- బాల్య వివాహాల నిరోధక చట్టం అమలుకు వ్యక్తిగత చట్టాలు అడ్డంకి కారాదన్న న్యాయస్థానం
- సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, మనోజ్ మిశ్రా, జేబీ పార్థీవాలాతో కూడిన ధర్మాసనం కీలక ఆదేశాలు
- బాల్యంలో పెళ్లి చేస్తే, జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛను హరించినట్లేనన్న కోర్టు

## మరోసారి రష్యా పర్యటనకు ప్రధాని మోదీ

- నాలుగు నెలల్లో రెండోసారి
- ఈనెల 22 నుంచి 24 వరకూ జరగనున్న 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో పాల్గొననున్న మోదీ
- ఈ ఏడాది జులై 8 -9 తేదీల్లో ఆయన రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే



# ఇవి అమలైతే మనమే నెంబర్ వన్

-మొదటిపేజీ తరువాయి

లేదని అన్నారు. కేడర్?నీ నిర్లక్ష్యం చేస్తున్నారని.. తన దగ్గర అన్ని వివరాలు ఉన్నాయని చెప్పారు. ఏ వ్యక్తి కూడా పార్టీ, కేడర్ లేకుండా గెలవలేరని ఎం చంద్రబాబు అన్నారు.

### గతంలో నష్టం జరిగింది...

"పార్టీ ఇచ్చిన విజయం మీది. పార్టీ వద్దు అనుకునే వారు ఇండిపెండెంట్?గా గెలవాలి. పార్టీని రీస్ట్రక్చర్ చేసిన ప్రతిసారీ కార్యకర్తలు అర్థం చేసుకుని మద్దతుగా నిలిచారు. కార్యకర్తలు అధిష్ఠానం నిర్ణయాలకు మద్దతు పలికారు. పార్టీ ద్వారా గెలిచిన వారు పార్టీ సిద్ధాంతాలు, నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి. పొలిటికల్ గవర్నరెన్స్ అంటే ప్రజలకు చేసే మంచిలో మనం భాగస్వాములుగా ఉండటం. పార్టీని క్యారీ చేయాలి. ?పబ్లిక్?ను కన్విన్స్ చేయాలి. ఇది జరగకపోవడంతోనే గతంలో నష్టం జరిగింది. తప్పు చేసిన వారిని చట్టబద్ధంగా శిక్షిద్దాం. ఇష్టం వచ్చినట్లు అరెస్టులు జరగాలి అంటే కుదరదు. అది నా విధానం కాదు. చెడ్డపేరు తెచ్చుకునేందుకు మాత్రం నేను సిద్ధంగా లేను. ఇసుక విషయంలో ఎవరు వేలు పెట్టవద్దు....ఇసుక విషయంలో తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని అధికారులకు స్పష్టంగా చెప్పా. ఇసుక విధానం సక్రమంగా అమలు కాకపోతే అధికారులను కూడా బాధ్యులను చేస్తా. అధికారులు నిబంధనల అమల్లో కఠినంగా ఉండాలి" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో జగన్ అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని వ్యాఖ్యానించారు. ఏ వ్యవస్థ కూడా సజావుగా పనిచేస్తోంది అనుకోవడానికి లేకుండా విధ్వంసం చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా దారిమళ్లించారని ఆరోపించారు. గతంలో ఎప్పుడూ కూడా ఇలాంటి పరిస్థితులను చూడలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ అరాచకం చూసినా, దాని వెనుక ఏదో ఒక గంజాయి బ్యాచ్ ఉంటోందని, తప్పు చేసిన వాళ్లను మాత్రం విడిచిపెట్టే ప్రసక్తేలేదని చంద్రబాబు హెచ్చరించారు. అధికారంలోకి రాగానే ఏడు అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇసుక, మద్యంపై కొత్త పాలసీలు తీసుకువచ్చామని చెప్పారు. అయితే ఇసుక, లిక్కర్ అంశాల్లోనే కాకుండా... ఇతర వ్యాపారాల్లోనూ ఎవరూ జోక్యం చేసుకోవద్దని టీడీపీ ప్రజాప్రతినిధులకు చంద్రబాబు స్పష్టం చేశారు. మాగుంట కుటుంబం ఎప్పటినుంచో లిక్కర్ వ్యాపారంలో ఉందని, ఆ విధంగా కుటుంబ వారసత్వంగా వచ్చే వ్యాపారాలు చేసుకుంటే ఫర్వాలేదని, కొత్తగా లిక్కర్ వ్యాపారంలోకి వెళ్లి ధనార్జన చేయాలని ప్రయత్నించవద్దని హెచ్చరించారు. నేతలకు విశ్వసనీయత రావాలంటే ఎంతో సమయం పడుతుందని, ఆ విశ్వసనీయత పోవడానికి నిమిషం చాలని... ఇది తనకు కూడా వర్తిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ఎప్పటినుంచో ప్రముఖ పాత్ర పోషిస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అభివర్ణించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న టీడీపీ శక్తిమంతమైన పార్టీగా ఆవిర్భవించిందని చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ ఏనాడూ అధికారం కోసం అర్రులు చాచలేదని, దేశం కోసం, ప్రజల కోసం పాటుపడడమే టీడీపీకి పరమావధి అని వివరించారు.

### ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించను...

"నేను ఇసుక విషయంలో ప్రజలకు హామీ ఇచ్చాను.. ఆ హామీని అమలు చేసి చూపాల్సిందే. ఎవరో ఒకరిద్దరి నేతల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఎందుకు సహించాలి. మద్యం విషయంలో కూడా ఎవరూ జోక్యం చేసుకోకండి. 2029లో మళ్లీ మీ అందరినీ గెలిపించుకోవాలని చూస్తున్నా.. మీ పనితీరు కూడా బాగుండాలి. మీ పనితీరుపై మళ్లీ త్వరలో ఐవీఆర్ఎస్ ద్వారా సమాచారం, ఫీడ్ బ్యాక్ తీసుకుంటా. ప్రజలనుంచి వస్తున్న వినతులను పరిష్కరించే విషయంలో ఎమ్మెల్యేలు శ్రద్ధ చూపాలి. ప్రజల నుంచి వచ్చే వినతుల పరిష్కారంపై పర్యవేక్షణకు మంత్రులతో సబ్ కమిటీ వేయాలని నిర్ణయం తీసుకున్నాం. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పరిష్కరించే విధానం తీసుకువద్దాం. కేంద్ర ప్రభుత్వం ఏపీలో హైవేల నిర్మాణంపై లక్ష కోట్లు ఖర్చు పెట్టబోతోంది. అలాగే రైల్వేలో రూ. 75 వేల కోట్ల పనులు ఏపీలో జరగనున్నాయి. ఈ పనులు వేగంగా పూర్తి అయ్యేలా మనం కూడా సహకరించాలి. వీటిపై ఎమ్మెల్యేలు, ఎంపీలు ఓనర్ షిప్ తీసుకుని పనిచేయాలి. అప్పుడు ప్రజల్లో మంచి పేరు వస్తుంది. ఆ ప్రాజెక్టులు వేగంగా పూర్తి అయ్యేలా దృష్టిపెట్టాలి. పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకోవాలి. పట్టభద్రుల ఓట్లనమోదులో పార్టీ నేతలు పనిచేయాలి. ఓట్ల నమోదుకు ఇంకా 19 రోజుల సమయం మాత్రమే ఉంది.మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు ఎమ్మెల్యేలకు, జిల్లా పార్టీ అధ్యక్షులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలి. కూటమి నేతలతో కూడా సమన్వయం చేసుకోవాలి" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు టీడీపీ సమర్థవంతమైన పాత్ర పోషించిందని చంద్రబాబు తెలిపారు. నాడు ఎలాంటి పదవులు తీసుకోకుండానే వాజ్ పేయి ప్రభుత్వంలో కొనసాగామని గుర్తు చేశారు. పార్టీ కూడా ఓ కుటుంబం వంటిదేనని, చిన్న చిన్న సమస్యలు ఉండడం సహజమేనని అన్నారు. "పార్టీలో ఉన్న వారు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాల్సిన అవసరం ఉంది. ఇప్పటి పరిస్థితుల్లో కార్యకర్త తప్పు చేసినా సీఎంపై ఆ ప్రభావం పడుతుంది. పార్టీ కూడా నష్టపోతుంది. మిమ్మల్ని ఎవరూ గమనించడంలేదు అనుకోవద్దు. ఇటీవల ఎన్నికల్లో అవతలి వారు బస్తాల కొద్దీ డబ్బులు వెదజల్లారు. కేవలం డబ్బుతోనే ఎన్నికలు జరుగుతాయనుకోవద్దు. మనపై నమ్మకంతోనే ప్రజలు ఓటేశారు. కేంద్రంలో అనుకూల ప్రభుత్వం వచ్చింది కాబట్టే క్రమంగా నిలదొక్కుకుంటున్నాం. కూటమిలో ఉన్నాం కాబట్టి మిగతా భాగస్వామ్య పార్టీలను కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి" అంటూ చంద్రబాబు కర్తవ్య బోధ చేశారు.

### అందుకే 11 సీట్లు

వైసీపీ చేయని తప్పు లేదు. ప్రజల్ని బెదిరించారు... అన్ని విధాలా దందాలకు పాల్పడ్డారు. అందుకే ప్రజలు 151 సీట్ల నుండి 11 సీట్లకు కుదించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన దౌర్జన్యాలు, బెదిరింపులను తట్టుకుని నిలదొక్కుకున్నాం... ఎదిరించాం... ప్రజలకు అండగా ఉన్నాం. అందుకే చరిత్రలో లేని విధంగా 93 శాతం స్ట్రైక్ రేట్ తో ఘనవిజయం సాధించాం. మన ప్రభుత్వంలో కక్ష సాధింపులు ఉండవు... అలాగని తప్పు చేసిన వారిని వదిలిపెట్టం. గత ప్రభుత్వం మాదిరి కక్ష సాధింపులకు పాల్పడితే మనకూ వారికి తేడా ఉండదు.

### ఇవి అమలైతే మనమే నెంబర్ వన్

జాబ్ ఫస్ట్ విధానంతో దేశంలోనే మొదటిసారిగా ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చేవారికి అదనపు ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పాం. 10 శాతం అదనంగా ఉద్యోగాలు కల్పించే వారికి ప్రోత్సాహకాలు మరింత ఇస్తామని ప్రకటించాం. ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఈ ఎంటర్ ప్రెన్యూర్ డెవలెప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ పార్క్, గ్రీన్ ఎనర్జీ....ఇలా 6 పాలసీలు తీసుకొచ్చాం. సూపర్ 6 హామీలులాగే సూపర్ 6 పాలసీలు తీసుకొచ్చాం. ఇవి అమలైతే ఏపీ నెంబర్ వన్ గా అవుతుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కింద అమరావతిలో హెడ్ క్వార్టర్, 5 జోన్లలో 5 ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంట్లో ఒక వ్యవస్థాపకులు ఉండాలి. రతన్ టాటా స్ఫూర్తితోనే ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ లు ఏర్పాటు చేస్తాం. ఇందులో రైతులను కూడా భాగస్వాములను చేస్తాం.

### ప్రధాని మోదీ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శనీయం

ప్రధాని మోదీని చూసి నేర్చుకోవాల్సింది ఆయనకున్న పట్టుదల, కృషి.మూడు సార్లు ప్రధాని అయినా మళ్లీ రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తున్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలను దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నారు. దేశంలో ఎవరికీ రాని విజయం మోదీ సాధించారంటే దాని వెనక కఠోరమైన శ్రమ, క్రమశిక్షణ ఉంది. పార్టీలో ఎవరూ తప్పు చేయకుండా చూసుకుంటున్నారు.

### మేనిఫెస్టో హామీల అమలుపై ధైర్యంగా చెప్పండి

ఎన్నికల మేనిఫెస్టో అమలుపై ధైర్యంగా చెప్పండి. ఇచ్చిన మాట ప్రకారం చెత్త పన్ను రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులు కార్పొరేషన్ ఏర్పాటు, గౌడలకు మద్యం షాపుల్లో రిజర్వేషన్లు, అర్చకుల జీతాలు రూ.10 వేలకు పెంపు, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనం పెంపు, ధూపదీప నైవేద్యాలకు రూ.5 వేల నుండి 10 వేలకు పెంచాం. వేద పాఠశాలల్లో చదువుకున్న వారికి నిరుద్యోగ భృతి రూ.3 వేలు కూడా అందిస్తాం. చేనేత వస్త్రాలకు జీఎస్టీ ఎత్తేయాలని కేంద్రాన్ని కోరతాం. చేనేత కార్మికుల ఇళ్ల నిర్మాణాలకు అదనంగా రూ.50 వేలు అందిస్తాం. పారదర్శక పాలనలో భాగంగా జీవోలు కూడా ఆన్ లైన్ లో పెట్టాం.

### ఏపీకి ఒకటే రాజధాని... అది అమరావతి

రాష్ట్రానికి రాజధాని ఒక్కటే ఉంటుంది... అది అమరావతే. విశాఖ ఆర్థిక రాజధానిగా ఉంటుంది కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. ఓర్వకల్లు, ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తాం. పోలవరానికి రూ.12,517 కోట్లు మంజూరయ్యాయి. ఫేజ్-1ను రెండేళ్లలో పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం కూడా మళ్లీ ప్రారంభిస్తాం. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ కోసం రూ.1 లక్ష కోట్లు పెట్టుబడులు పెడుతున్నారు... దీనికి జెన్ కోను కూడా భాగస్వామ్యం చేస్తున్నాం. రాజధాని రైతులకు రూ.400 కోట్లు బకాయిలు చెల్లించాం. ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు ఇవ్వడంతో పాటు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం అందిస్తాం.

### దీపావళికి ఉచిత గ్యాస్ పథకం ప్రారంభం

దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తాం. వైసీపీ చేసిన అరాచకం భరించలేక ప్రజలు మనల్ని గెలిపించారు... మనం మళ్లీ గెలవాలి అంటే ఎన్డీయే కూటమి చేసే పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపించాలి... అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# న్యాయం గెలిచిందంట... మరి వీటి సంగతేంటి?

-మొదటిపేజీ తరువాయి

కడుతున్నాడు? చంద్రబాబు అబద్ధాలకు ఏ స్థాయిలో రెక్కలు కడుతారంటే..స్కిల్ స్కామ్లో ఆశ్చర్యం కల్గిస్తోందని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో ఈడీ ఒక పత్రిక ప్రకటన గమనిస్తే..ఇందులో చంద్రబాబుకు ఈడీ క్లీన్ చీట్ ఇచ్చినట్లు ఎక్కడైనా ఉందా? ప్రెస్నోట్లో ముఖ్యాంశాలు వీడియో రూపంలో మీడియాకు వైయస్ జగన్ వివరించారు. ఈడీ లెటర్ చదివితే ఎవరికైనా అర్థమవుతుంది. ఇదే కేసులో చంద్రబాబుతో పాటు సుమన్బోస్, వికాస్ కల్కేకర్ నిందితులే. వీరికి సంబంధించిన ఆస్తులు అటాచ్ చేస్తూ ఈడీ ప్రెస్నోట్ ఇచ్చింది. 13చోట్ల చంద్రబాబు ఫైళ్లపై సంతకాలు చేసి రూ.370 కోట్లు ఇస్తే వీరు షెల్ కంపెనీ ద్వారా దోచుకున్నారు. చంద్రబాబు అఫిషియల్ వెబ్సైట్లో నిజం నిలిచింది..న్యాయం గెలిచిందంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ఈడీ క్లీన్చిట్ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నారు. ఈ మాదిరిగా వక్రీకరించడం అన్నది ఎవరికి సాధ్యం కాదు. ఒక్క చంద్రబాబుకే అది సాధ్యం. నిందితుల ఆస్తులు ఈడీ అటాచ్ చేస్తే..చంద్రబాబు సమాధానం చెప్పరు. వీరికి ఎల్లోమీడియా వత్తాసు పలుకుతుంది. అసలు ఈడీ ప్రెస్నోట్లో క్లీన్చిట్ అని ఉందా? సుమన్బోస్, వికాస్కు డబ్బులు ఎవరిచ్చారు. చంద్రబాబు 13 చోట్ల సంతకాలు పెట్టి రూ.371 కోట్లు విడుదల చేయడం వాస్తవం కాదా? సిమెన్స్ కంపెనీయో ఆ డబ్బులు మాకు ముట్టలేదని చెప్పింది వాస్తవం కాదా? . ఆ డబ్బులు దారి మళ్లించడం వాస్తవం కాదా? హవాలా



మార్గంలో చంద్రబాబు జేబులోకి ఆ డబ్బు చేరింది వాస్తవం కాదా? ఇద్దరు ఐఏఎస్ అధికారులు మెజిస్ట్రేట్ ముందు వాగ్మూలం ఇచ్చింది వాస్తవం కాదా?, ఇవన్నీ కనిపిస్తుంటే..చంద్రబాబు మాత్రం న్యాయం గెలిచింది, నిజం నిలిచింది అంటూ ప్రచారం చేసుకుంటున్నాడు. ఇంత దారుణమైన స్కామ్ కంటికి కనిపిస్తున్నా వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా దోచుకో పంచుకో తినుకో మాఫియా నడుస్తోంది. ప్రభుత్వం ఏర్పడి అయిదు నెలలు గడుస్తున్నా సూపర్ 6 లేదు, సూపర్ 7 లేదని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు కావొస్తుంది ..చంద్రబాబు పాలన గమనిస్తే కనిపిచ్చేది ఏమిటంటే..ఎక్కడా కూడా మచ్చుకైనా కూడా ఈ ప్రభుత్వ హయాంలో ..మా ప్రభుత్వ హయాంలో మాదిరిగా డీబీటీ కనిపించదు. చంద్రబాబు హయాంలో కనిపించేది ఏంటంటే డీపీటీ..దోచుకో..పంచుకో..తినుకో..ఈ పాలన మాత్రమే ఈ ఐదు నెలలుగా కనిపిస్తోంది. వెళ్లి వలంటీర్లకు రూ.10 వేలు జీతం అంటూ మోసం చేశారు. ప్రచారంలో భాగంగా చిన్నపిల్లలు కనిపిస్తే నీకు రూ.15 వేలు, అమ్మలు కనిపిస్తే నీకు రూ.18 వేలు అంటారు. పెద్దమ్మలు కనిపిస్తే నీకు రూ.45 వేలు ఇస్తాం..సంతోషమా? అంటారు. ఉద్యోగం కోసం వెతుక్కుంటూ పిల్లాడు కనిపిస్తే నీకు రూ.36 వేలు సంతోషమా అంటారు. రైతు కనిపిస్తే నీకు 20 వేలు అని ఊదరగొట్టారు. ప్రజల ఆశలతో చెలగాటమాడి అధికారంలోకి వచ్చారు. వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు.

### రూ. 99లకే క్వార్టర్ లిక్కర్ ఏదీ?

చంద్రబాబు ఎన్నికల సమయంలో రూ.99లకే లిక్కర్ ఇస్తామని ఊదరగొట్టారు. చంద్రబాబు ఏరకంగా స్కామ్లుగా మార్చుతారో ఇది ఇక ఊదాహరణ. ఎన్నికల అయిపోయిన తరువాత పరిస్థితి చూస్తే ..ఐదు నెలలు కావొస్తుంది. చంద్రబాబు హయాంలో బ్రాండ్లు చూస్తే ఆశ్చర్యమనిపిస్తుంది. అప్పట్లో భూమ్ భూమ్ బీర్, ప్రెసిడెంట్ మెడల్, పవన్ స్టార్ 999, రష్యాన్ , హెవెన్స్ డోర్, క్రేజీ డార్క్, నెపోలియన్, సెవెన్త్ హెవెన్, హైద్రాబాద్ బ్రాండ్ విస్కీ, బ్లూమ్ డే..బ్రాండ్లు ఉండేవి. చివరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉంటూ కూడా చంద్రబాబు కొత్త బ్రాండ్లు రిలీజ్ చేశారు. 14.05.2019లో కొత్త బ్రాండ్లు చంద్రబాబు రిలీజ్ చేశారు. చంద్రబాబు రూ.99లకే మద్యం ఇస్తామంటున్నాడు. ఇది కూడా ఒక స్కామే. కొద్ది రోజులు ఆగితే అది కూడా బయటకు వస్తుంది. తక్కువ రేటుకు ఇస్తున్నాడంటే అందులో ఎంత క్వాలిటీ ఉంటుందో అర్థం చేసుకోవాలి. ప్రజల జీవితాలే కాదు..ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. ఇందుకోసం డిస్ట్రిబూషన్ చానల్ను కంట్రోల్లోకి తీసుకున్నాడని వైఎస్ జగన్ ఆరోపించారు.

## తక్కువ ధరకే వంట నూనె

-మొదటిపేజీ తరువాయి

ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ప్రజల నుంచి సబ్సిడీ వంట నూనెకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. దీంతో సప్లైకి దిగుమతి దారుల నుంచి ఇబ్బందులు లేకుండా సప్లై పెంచడం కోసం ఈ సమావేశం నిర్వహించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచిన నేపథ్యంలో వంట నూనెల ధరలు పెరిగే అవకాశం ఉందని అన్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వంట నూనెల దిగుమతి దారులు సప్లై పెంచాలని, సరైన సమయంలో సప్లై అందించాలని కోరారు. కందిపప్పు సరఫరాదారులతో మాట్లాడారు. మార్కెట్ ధరలకు కందిపప్పు కొనుగోలు చేసి సబ్సిడీ ధరలపై పేదప్రజలకు కందిపప్పు సరఫరా చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. సరఫరా దారులు ప్రజలకు సహకరించాలని మంత్రిమనోహర్ కోరారు. టెండర్?లో పేర్కొన్న విధంగా పూర్తి స్థాయిలో కందిపప్పు సరఫరా చేయాలని ఆదేశించారు. నాణ్యమైన కందిపప్పు సరఫరా చేయకపోతే చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం నష్టాన్ని భరిస్తూ సబ్సిడీపై కందిపప్పు అందించాలనే ఆశయంతో పనిచేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. కందిపప్పు సరఫరాదారులతోనూ మంత్రి నాదెండ్ల సమావేశం నిర్వహించారు. మార్కెట్ ధరలకు కందిపప్పు కొనుగోలు చేసి సబ్సిడీ ధరలపై పేద ప్రజలకు కందిపప్పు సరఫరా చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి సరఫరా దారులు సహకరించక పోవడాన్ని మంత్రి నాదెండ్ల అసహనం వ్యక్తం చేశారు. టెండర్ లో పేర్కొన్న విధంగా పూర్తి స్థాయిలో కందిపప్పు సరఫరా చేయాలని, అదే విధంగా నాణ్యమైన కందిపప్పు సరఫరా చేయకపోతే చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

## రెడ్ బుక్ పేరు చెబితే జగన్‌కు భయమెందుకు?

-మొదటిపేజీ తరువాయి

ఆశిస్తున్నట్టు తెలిపారు. ఇంత జరిగినా బ్లూ మీడియాలో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు. సాక్షి మీడియాపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తనపై ఒక్క ఆరోపణను కూడా సాక్షి మీడియా నిరూపించలేకపోయిందని అన్నారు. తాను ఎక్కడా ప్రజాధనాన్ని వృథా చేయలేదని, ఇకనైనా సాక్షి వాస్తవాలు తెలుసుకుని వార్తలు రాయాలని లోకేశ్ హితవు పలికారు. తప్పుడు ప్రచారం చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని సాక్షి యజమానిని హెచ్చరిస్తున్నా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగన్ పైనా లోకేశ్ ధ్వజమెత్తారు. "జగన్ చేసిన లిక్కర్ స్కాంపై విచారణ జరుగుతుంది. విచారణ పూర్తయితే లిక్కర్ స్కాంలో ఉన్న అందరిపైనా చర్యలు ఉంటాయి. ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినట్టు తేలితే వారిపై చర్యలు ఉంటాయి... జగన్ ఎందుకు కంగారు పడుతున్నాడు?" అని ప్రశ్నించారు. ఇక, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు అని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

### రెడ్ బుక్ పేరు చెబితే జగన్ కు భయమెందుకు?

ఎర్ర బుక్కు చూస్తే జగన్ ఎందుకు భయపడుతున్నారు? ఏ అధికారులు, వైసీపీ నాయకులు చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బంది పెట్టారో వారిపై చర్యలు తీసుకుంటానని చెప్పాను, దానికే నేను కట్టుబడి ఉన్నాను.నేను అంబేద్కర్ రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్నాను, నేను పాదయాత్ర చేస్తుంటే జీవో 1 తెచ్చి అడ్డుకోవాలని చూశారు. గతంలో టీడీపీ తరఫున వాదించిన అడ్వొకేట్లపై కూడా దాడులు చేశారు, వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. 2019లో బ్లూ మీడియా సాక్షి విశాఖ ఎడిషన్ లో నాపై ఫేక్ న్యూస్ పబ్లిష్ చేసింది. దానిపై నేను 75కోట్లకు పరువునష్టం దావా వేశాను. వాదనలు, క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగుతోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ వాహనం గానీ, వసతి వినియోగించలేదు. ఫ్లయిట్ టిక్కెట్లు కూడా నేనే కొనుక్కుంటున్నాను. ప్రజాజీవితంలో మేం బాధ్యతగా మెలిగే వాళ్లం. మూడోసారి విశాఖకు వచ్చాను. నేను పాదయాత్రలో వాడిన బస్సులోనే విశాఖ పార్టీ కార్యాలయంలో బసచేస్తున్నా.

### క్యాలండర్ ప్రకారమే సూపర్-6 పథకాల అమలు!

సూపర్ సిక్స్ పథకాల అమలుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ పథకాల అమలుకు మా వద్ద క్యాలండర్ ఉంది. దాని ప్రకారమే ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ముందుకు ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి పెన్షన్ సొమ్ము పెంచి ఇస్తున్నాం. అన్నాక్యాంటీన్లు ప్రారంభించాం. నిరుద్యోగులకు మెగా డిఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చాం. విద్యావ్యవస్థను కూడా బలోపేతం చేస్తున్నాం. వివిధ సామాజికవర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం పలు కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. జగన్ మాదిరి కల్లబొల్లి కబుర్లు చెప్పం. గత ఎన్నికల సమయంలో ఆయన చెప్పిన సంపూర్ణ మద్య నిషేధం, సిపిఎస్ రద్దు ఏమయ్యాయి? నోటికొచ్చినట్లు మాట్లాడటం కరెక్టు కాదు.

### మద్యం ఎంఆర్ పి ధరలకు అమ్మాల్సిందే!

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మద్యం షాపుల్లో ఎంఆర్ పి ధరలకే మద్యం విక్రయించాలి. షాపులు ప్రారంభించి రెండురోజులే అయింది. పకడ్బందీగా విజిలెన్స్ ఏర్పాటు చేసి, ఎంఆర్ పి అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలో అక్రమ మద్యంపై వచ్చిన ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది, నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

### రుషికొండపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం

మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒక్కడు ఉండటానికి రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎన్జీటీ రూ.200 కోట్లు ఫైన్ వేసింది. ఒక వ్యక్తి బతకడానికి ఇంత సొమ్ము ఖర్చు చేయడం అవసరమా? ఈ డబ్బుతో లక్షలమంది గూడులేని పేదలకు ఇళ్లు లభించేవి. రుషికొండ ప్యాలెస్ ను ఏం చేయాలనే విషయమై ఆలోచించి ఒక సముచితమైన నిర్ణయం తీసుకుంటాం. అప్పటివరకు దానిని జాగ్రత్తగా పరిరక్షించాల్సి ఉంది. అందుకోసం ప్యాలెస్ చుట్టూ ఉన్న రెండు రోడ్లలో ఒకటి మూసివేసి ఉంచారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రెండో రహదారిని ప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తాం.

### నవంబర్ - డిసెంబర్ లో పూర్తిస్థాయి బడ్జెట్!

నవంబర్, డిసెంబర్ నెలల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతాం. విశాఖలో ఫ్రీహోల్డింగ్ భూములపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక రెవిన్యూ మంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చిన జీవో 117 పై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నెలరోజుల్లో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ఉచిత ఇసుక విధానంలో లోపాలను సరిచేస్తాం. 2019లో ఏధరకు ఇసుక లభించిందో అదే ధరకు ఇసుక లభ్యమయ్యేలా చూస్తాం. యూనివర్సిటీల్లో కొత్త వీసీల నియామకానికి సెర్చ్ కమిటీ ఏర్పాటు కావాల్సి ఉంది. వీసీల నియామకం పూర్తిచేశాక ఆయా యూనివర్సిటీల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తాం.

## బర్మా కాందిశీకుల భూములు అన్యాక్రాంతం

-మొదటిపేజీ తరువాయి

సంతతి 7వేల కుటుంబాలకు పైగా విశాఖకు తరలివచ్చాయి. తమకు ఉద్యోగం, వ్యాపార రుణాలు, ఇల్లు నిర్మించి ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. తన రెండు రోజుల పర్యటనలో భాగంగా విశాఖ చేరుకున్న మంత్రి నారా లోకేష్ శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో 44వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 2013 ఏడాది ఆర్టీసీ రిక్రూట్మెంట్ డ్రైవర్లను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ ఆర్టీసీ డ్రైవర్లు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విశాఖ రీజియన్ లో 2013లో ఎంపికైన తమను 2022లో విధుల్లోకి తీసుకున్నారు. దీంతో సర్వీసు చాలా నష్టపోయాం. గత వైసీపీ ప్రభుత్వంలో తమకు పీఆర్సీ కూడా అమలుచేయలేదు. ఉద్యోగ భద్రత లేక ఆందోళన చెందుతున్నామని, పీఆర్సీ వర్తింపజేయడంతో పాటు తమను క్రమబద్ధీకరించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. విశాఖ భీమునిపట్నంలో మొత్తం నగదు చెల్లించి తాము కొనుగోలు చేసిన 78 సెంట్ల భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా వైసీపీ అండతో అక్రమాని వెంకటరావు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, విచారించి తగిన న్యాయం చేయాలని నకేళ్లా సోమరాజు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో చంద్రబాబునాయుడు గారి అక్రమ అరెస్ట్ వార్త విని తన భర్త గుండెపోటుతో మరణించాడని, దీంతో తమ కుటుంబానికి ఎలాంటి ఆధారం లేకుండా పోయిందని అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కండపాలెంకు చెందిన ముచ్చకర్ల ధారాలక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. వడ్డాది కేజీబీవీ నందు ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అధికారులు చేసిన తప్పునకు న్యాయం కోసం పడిగాపులు కాస్తున్నానని విశాఖ రూరల్ కు చెందిన కే.చిన్నారావు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. 2012లో వుడా అనుమతులు ఉన్న 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేశాను. 1981లో సొసైటీకి దాఖలైన సదరు భూమిని 35 ఏళ్ల దర్వాత నిషేధిత జాబితాలో చేర్చారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఉద్యోగ విరమణ అనంతరం వచ్చిన నగదును కుమార్తెల వివాహం కోసం అగ్రిగోల్డ్ లో పొదుపుచేశానని, సంస్థ బోర్డు తిప్పేయడంతో రోడ్డున పడ్డామని శ్రీకాకుళానికి చెందిన గంగాడ కొర్లమ్మ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి ఆధారం లేదని, తమ డిపాజిట్ తిరిగి చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖకు చెందిన బత్తుల దుర్గా ప్రణీత్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన ఉద్యోగం కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. బీసీఏ కంప్యూటర్స్, ఎంబీయే చదివిన తన కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖకు చెందిన అనసూరి మధుసూదనరావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. షెడ్యూల్ కులానికి చెందిన తనకు రేషన్ దుకాణం మంజూరు చేసి ఆదుకోవాలని విశాఖ కంచరపాలెంకు చెందిన మొర్ల రాజారావు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ ను పలువురు నాయకులు, కార్యకర్తలు కలిశారు. అనంతరం వారితో ఫోటోలు దిగారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పీసీపల్లిలో "ఉగ్ర" మార్క్...

## మెడికల్ హబ్‌కు ప్రయత్నాలు
## శాశ్వత పనులకు పెద్దపీట





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 18)

అభివృద్ధికి కేరాఫ్ ఉగ్ర....ఎమ్మెల్యేగా కనిగిరి ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారు. 2009, 2024లో ఉగ్ర గెలుపులో పీసీపల్లి మండలం కీలకం...2009లో పీసీపల్లి మండలంలో మంచి మెజార్టీ రావడమే కాక ఆయన గెలుపుకు కీలకమైంది. గత ఎన్నికల్లో కూడా అనుకున్నంత మెజార్టీ దాదాపుగా సాధించారు. దాంతో ప్రత్యేకించి పీసీపల్లి అభివృద్ధిలో ఎమ్మెల్యే ఉగ్ర మార్క్ ఎక్కువగా ఉంది. వైసీపీ హయాంలో పీసీపల్లి మండలంలో చెప్పుకోదగ్గ పని ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. గ్రామీణ రహదారులు అత్యంత దారుణంగా ఉన్నాయి. ఎమ్మెల్యేగా ఉగ్ర ఎన్నికైన తరువాత పీసీపల్లి మండల కేంద్రంలో అధ్వాన్నపు రోడ్లను చూసి రూ.1.90 కోట్ల నిధులతో సిసి రోడ్లను మంజూరు చేశారు. ఆ పనులకు శుక్రవారం భూమి పూజ కూడా చేశారు. బ్రిటీష్ కాలం నుండి హామీలకే పరిమితమైన పాలేటిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించారు. అలానే కనిగిరి-కందుకూరు రోడ్డులో రాకపోకలకు అంతరాయంగా ఉండే అలవలపాడు పాలేటి పై బ్రిడ్జి నిర్మించి ప్రయాణీకుల కష్టాలను తొలగించారు. పొగాకు ఎక్కువగా పండించే పీసీపల్లి ప్రాంత రైతుల కోసం పొగాకు బోర్డు ఏర్పాటు చేయించారు. పీసీపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను అప్పటి ప్రభుత్వం ఎత్తివేస్తుండగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి కాలేజీ ని ఎత్తివేసే ప్రక్రియను ఆపి పక్కా భవనాలకు నిధులు కేటాయించేలా చేసి పేద విద్యార్థులకు ఇంటర్ విద్య అందేలా చేశారు. పీసీపల్లి మండలంలో 2000 ఎకరాల్లో మెడికల్ హబ్ ఏర్పాటుకు టీడీపీ ప్రభుత్వం ద్వారా కృషి చేస్తున్నారు. దీని ద్వారా ఉపాధి అవకాశాలు నిరుద్యోగులకు దొరకనున్నాయి. మెడికల్ హబ్ ఏర్పాటుకు సంబంధించి శనివారం కేంద్ర బృందం పీసీపల్లి మండలంలో పర్యటించనున్నట్లు సమాచారం.

రెండు పర్యాయాలు డాక్టర్ ఉగ్ర గెలుపులో పీసీపల్లి మండల ఓటర్లు ఆయనకు మెజార్టీ తెచ్చి పెట్టారు. అభివృద్ధి కార్యక్రమాలను జరిపించి పీసీపల్లిలో తిరుగులేని మెజార్టీ సాధించేందుకు ఎమ్మెల్యే ఉగ్ర ఒక ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. పార్టీలకు అతీతంగా ఉగ్రకు మద్దతు నిలిచే వారున్నారు. గత ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా 11 వేల మంది ఓటర్లు అభివృద్ధి చేస్తాడనే ఉద్దేశ్యంతోనే క్రాస్ ఓటింగ్ చేశారు. ఏది ఏమైనా పీసీపల్లి మండలంలో ఉగ్ర అభివృద్ధి మార్క్ శాశ్వతమని చెప్పవచ్చు...

# అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలకృషి

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 18)

బల్లికురవ మండలం అంబడిపూడి గ్రామంలో జరిగిన పల్లెపండగ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలతో కలిసి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా రూ.30 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని,రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రహదారులు ప్రారంభించామని,ఆనాడు జగన్ రెడ్డి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు?. 25వేల గోకులాలు నిర్మించి పాడి రైతులకు అండగా ఉండేలా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు,ఉద్యానవన రైతులకోసం 65 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగుచేసి హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. దీని వల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అవినీతి, దోపిడీయే యజ్ఞంగా పనిచేశారని 14లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టి పోయాడని ధ్వజమెత్తారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం

4



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

కారాగార ఆవరణాలు, ముద్దాయిల బ్యారక్‌లు, జైలు హాస్పిటల్ తదితర ప్రదేశాలను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శుక్రవారం పరిశీలించారు. జైలు భద్రతపై జైలు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ఖైధీలు జైలు జీవితాన్ని ఒక గుణపాఠంలా తీసుకొని పరివర్తనతో మంచి భవిష్యత్తు వైపు సాగాలన్నారు. అంతర్గత భద్రత పై జైలు అధికారులు, సెక్యూరిటీ రివ్యూ కమిటీ అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. అనంతరం జిల్లా కారాగారం పరిసరాలను, ఖైదీల గదులు, తదితర అన్ని ప్రదేశాలను తిరిగి పరిశీలించారు. జైలులో ఉన్న ఆడ, మగ ఖైదీలతో మాట్లాడి వారి యొక్క నేర వివరాలు, స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. జైలులో వారికి కల్పిస్తున్న మౌలిక వసతులు, సమస్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలతో ఎస్పీ మాట్లాడుతూ ఒక వ్యక్తి గతంలో క్షణికావేశంలో నేరము చేసి జైలు జీవితాన్ని గడుపుతున్నప్పటికీ తప్పులను సరిద్దిదుకోవాలని, వారి జీవితాన్ని మంచిగా మలుచుకోవడం వారి చేతుల్లోనే ఉందని, జైలు జీవితాన్ని ఒక గుణపాఠంలా తీసుకొని సమాజంలో గౌరవంగా మంచి వ్యక్తులుగా పరివర్తన చెందాలని, జైలు నుండి విడుదల అయ్యాక మంచి భవిష్యత్తు వైపు అడుగులు

# జిల్లా జైలును సందర్శించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

వేయాలని ఆకాంక్షించారు. అంతర్గత భద్రతపై జైలు సెక్యూరిటీ కమిటీ వారితో మాట్లాడుతూ ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, భద్రత లోపాలు లేకుండా చూసుకోవాలని, ఎలాంటి భద్రతా సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకొనిరావాలని ఎస్పీ గారు సూచించారు. జైలు అంతర్గత భద్రతపై, ఖైదీలలో పరివర్తన కోసం తీసుకోవలసిన మంచి చర్యలపై జైలు అధికారులకు పలు సూచనలు తెలియ చేసినారు. జైలు పరిసరాలు పరిశుభ్రంగా,ఆహ్లాదకరంగా ఉన్నాయని జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేసారు. జిల్లా ఎస్పీ వెంట జైలు సూపరింటెండెంట్ పి వరుణా రెడ్డి, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, జిల్లా జైలర్ రమేష్, శ్రీని వాసరావు , కారాగార వైద్యాధికారి డాక్టర యస్‌వియస్ బ్రహ్మతేజ, తది తరులు ఉన్నారు.

4

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా వైద్యులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలులోని మాతా శిశు వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి రిజిస్ట్రేషన్ విధానాన్ని సంబంధిత రిజిస్టర్స్ ను పరిశీలించారు. జనరల్ ఓపి వార్డును, ఎన్టిఆర్ వైద్య సేవల కౌంటర్ ను, ఆపరేషన్ థియేటర్ ను, ఫోస్ట్ నెటల్ వార్డు, కాన్పుల వార్డు, స్టెరిలైజేషన్ రూమ్‌ను, యాంటినెటల్ వార్డు ను తదితర విభాగాలను

# రోగులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





4

# అంతా అక్రమమే....

## రాష్ట్ర అభివృద్ధి శూన్యం
## కూటమి ప్రభుత్వం పై మీడియాతో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 18)

ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకి షాక్ లు మిద షాక్ లు ఇస్తూ పోతు సూపర్ సిక్స్ పేరుతో సూపర్ షాక్ ఇచ్చినటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ఆరు పాత హామీలను తుంగలో తొక్కి కొత్తగా మరో 6 హామీలు అంటూ ముందుకు వచ్చింది అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంతా అక్రమ వ్యాపారమే సాగుతుందన్నారు. మద్యం, ఇసుక, మట్టిలోనూ అక్రమ వ్యాపారమే సాగిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో అబద్ధపు ప్రచారాలతో అధికారం దక్కించుకొని హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. కొత్త ఆరు హామీలు ఎందుకు ముందుకు తీసుకువచ్చారంటే ముందు ఇచ్చిన 6 హామీలను ఎత్తి వేయటానికి కంకణం కట్టుకుందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాటల్లో చాలా స్పష్టంగా కనబడుతుంది అన్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ పేదవాడికి పిడికెడు అన్నం దొరికేటటువంటి పరిస్థితి లేదు పథకాలే ఎగ్గొట్టినటువంటి కూటమి ప్రభుత్వం వలన పేదలు విపరీతమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎద్దేవ చేశారు. వీటితోపాటు ఉచిత ఇసుక పేరుతో ఒక దోపిడీ అయితే మరోవైపు నాణ్యమైన మద్యం అంటూ విచ్చలవిడిగా ప్రోత్సహిస్తూ పేదవాడు సంపాదించుకునేటటువంటి డబ్బుని ప్రభుత్వ ఖజానానికి, ప్రభుత్వానికి రాకుండా పచ్చ నేతల యొక్క జోకులు నింపుకునే విధంగా ప్రయత్నం చేస్తుంది. విచ్చలవిడిగా అక్రమంగా మట్టిని తవ్వి దోచుకుంటూ వారి సొంతం చేసుకొని పచ్చనేతల జోవులు నింపుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ అధికారులను వారి యొక్క సొంత పనులు మరియు వారి భజనగా మార్చుకుంటున్నటువంటి ఈ కూటమి ప్రభుత్వం యొక్క విధానం చాలా తప్పుగా ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. పేదలకి ఎక్కడ ఆదుకునే పరిస్థితి లేదని అన్నారు. ఈ రాష్ట్రంలో అక్రమ ఇసుక, అక్రమ మద్యం, అక్రమ మట్టి తప్ప ఎక్కడ ఏ పథకం అమల్లోకి వచ్చిన ఊసే లేదని విమర్శించారు. ఈ రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వాన్ని ఛీ కొట్టి రోలు త్వరలోనే వస్తాయని పరిస్థితి నెలకొంటదని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం యొక్క మాటల ప్రభుత్వమని ప్రజలకు120 రోజులలో ప్రజలకు (తరువాయి 4లో...)

# అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలకృషి





సాగిస్తుందన్నారు. అధికారులు కూడా ప్రజలు మెచ్చేలా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పునరంకితం కావాలని సూచించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయని. అభివృద్ధిని గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో ప్రజలను సంక్షోభంలోకి నెట్టివేశాడన్నారు. కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర పునఃనిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. నూతన రోడ్లు,మరుగు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దశలవారీగా అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొత్త పింఛన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు,ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా జైలును సందర్శించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్





# అంతా అక్రమమే....

అర్థమైందని అన్నారు. కోడం ప్రయత్నం ఎంత దుర్మార్గాలకు దాతృస్త్యానికి రాష్ట్రంలో రాష్ట్రాలు చేస్తున్నారు కనపడుతుందని అన్నారు. ప్రభుత్వం నిజంగా ఈ ప్రజల్ని మోసం చేసేటటువంటి ఈ యొక్క విధానాల్ని మార్చుకోవాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోరుతున్న ఎర్రగొండపాలెంలో విచ్చలవిడిగా జరుగుతున్నటువంటి అక్రమ బియ్యం అక్రమ మహత్యం అక్రమం మట్టి అక్రమ ఇసుక ఆక్రమ ఉద్యోగాల నియామకాలు అక్రమంగా డబ్బు తీసుకొని నియామకాలు జరపడం ఇవన్నీటిని కూడా ఆపకపోతే ఉద్యమిస్తామని మీ అందరికీ తెలియజేసుకుంటూ ఖబర్దార్ ఎవరైతే ఒక పార్టీ కోసం డబ్బు కోసం వారి యొక్క బాధ్యతలు మరిచి ప్రభుత్వ ఉద్యోగస్తులు పనిచేస్తున్నారో వారికి కచ్చితంగా వారికి శిక్ష పడేలాగా వారి మీద చర్యలు తీసుకునేలాగా కచ్చితంగా ప్రయత్నం చేస్తాం అన్నారు. మీరు ఏవైతే తప్పులు చేస్తున్నారో వాటిని ఎత్తిచూపుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా మీ యొక్క తప్పుల్ని చూపించి ఎండ కడతామని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఏవైతే అక్రమాలు జరుగుతున్నాయో తక్షణమే వాటిని ఆపకపోతే పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వంపై ఉద్యమిస్తామని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, యర్రగొండపాలెం మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ కిరణ్ గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోగులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి





క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. శానిటేషన్, సెక్యూరిటి సిబ్బంది వివరాలను, వారి అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతోపాటు నిర్వహణ, పారిశుద్ధ్య ఏర్పాట్లు పై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, వైద్యులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సుపరింటెండెంట్ డాక్టర్ సంధ్య, ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలడంతో తృటిలో తప్పిన ప్రమాదం

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన తహల్దార్ జితేంద్ర



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, అక్టోబర్ 18)**

బేస్తవారిపేట గ్రామపంచాయతీలోని సోమవారిపేట గ్రామంలో దాదాపు 20 సంవత్సరాల క్రితం కట్టించిన కొంపల వెంకటరత్నం 60 అణు వృద్ధురాలి నివాసం ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల కారణంగా బుధవారం రాత్రి సమయంలో గోడలు పడిపోవడంతో కారెపోతుల రంగారావు అను పక్క ఇంటి వాళ్ళ కాంపౌండు బాత్ రూమ్ కూడాతో సహా కూలిపోవడం జరిగింది. ప్రాణాపాయం జరగలేదు గ్రామస్తుల సమాచారంతో విషయం తెలుసుకున్న బేస్తవారిపేట తహసిల్దార్ జితేంద్ర,వీఆర్వో శేఖర్ రెడ్డి వీఆర్ఏలు మరియు విద్యుత్ శాఖ ఉద్యోగులు సాక్ష్యం మేము సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కుటుంబీలను పరామర్శించి వారికి జరిగిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలాగా చేస్తామని భరోసా ఇచ్చారు దీనికిగాను 1,20,000 నష్టం వాటిల్లినట్టు తెలుపగా నష్టపరిహారం అందే అలాగా చూస్తామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాల సమయంలో తడిసిన కరెంటు స్తంభాలు మట్టి మిద్దెలు ఇళ్లలోనే కరెంటు బోర్డులు నీళ్లు వేడి చేసుకునే హీటర్లు తదితర విద్యుత్ సరఫరాల దగ్గర అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. సంఘటన విషయాన్ని తెలుసుకొని వెంటనే తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని అధికారిగా తన యొక్క బాధ్యతను నిర్వర్తించిన బేస్తవారిపేట మండల తహసీల్దార్ జితేంద్ర కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏకేయూని సందర్శించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)**



జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా శుక్రవారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీని సందర్శించి ఏ.కే.యూ. ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరులతో మాటామంతీ నిర్వహించారు. తొలిసారిగా జిల్లా కలెక్టర్ ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి రావడంతో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, ఏ.కే.యూ. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజ మోహన్ రావు తదితరుల ఆద్వర్యంలో అధ్యాపకులు కలెక్టర్ అన్సారియాకు ఘన స్వాగతం పలికారు. వి.సి.ఛాంబర్ నందు ఏ.కే.యూ.ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు లతో బాటు యూనివర్శిటీ పరిధి లోని వివిధ సెక్షన్ల



అధిపతులు, యూనివర్శిటీ కళాశాల అధ్యాపకులతో ఆమె ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు తదితరులు పలు విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ముఖ్యంగా యూనివర్శిటీ నిర్వహణ కోసం ప్రభుత్వం కేటాయించిన పేర్ణమిట్ట ప్రాంగణం నందు పనులు పూర్తి కాకపోవడంతో ప్రస్తుతానికి పెళ్ళూరు కాలనీ లోని పాత భవనాలను ఉపయోగించుకొని తరగతులు నిర్వహిస్తు న్నామని తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనట్లయితే పనులు సకాలంలో పూర్తి అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పరీక్షల నిర్వహణ విధి విధానాల గురించి వి.సి.ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వివరించారు. ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు 15 విభాగాలకు సంబంధించి విద్యార్థులు తమ ఉన్నత చదువులను కొనసాగిస్తున్నారని, వివిధ విభాగాలలో పరిశోధనలకు సంభంధించిన ప్రవేశాలు కూడా ఆశాజనకంగానే జరుగుతున్నాయని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు కలెక్టరుకు తెలియ జేశారు. అనంతరం కలెక్టర్ అన్సారియా వి.సి, రిజిస్ట్రార్,ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ లతో కలిసి యూనివర్శిటీ లో ఉన్న వివిధ విభాగాలను నిశితంగా పరిశీలించారు. ప్రస్తుత ప్రాంగణంలో ఏ మేరకు ఆటస్థలం ఉందో అడిగి తెలుసుకున్నారు. పేర్ణమిట్ట ప్రాంగణం వద్ద నివాస గృహాల నిర్మాణం కోసం ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా చేపట్టిన ఆక్రమణలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని కలెక్టర్ తమీమ్ అన్సారియా వి.సి, రిజిస్ట్రార్ లకు ఈ సందర్భంగా తెలిపారు. ఇదే కార్యక్రమంలో భాగంగా ఆమె ఏ.కే.యూ. కళాశాల ప్రాంగణాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరు తమీమ్ అన్సారియాతో బాటు వి.సి.ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలా మణి, డీన్ సి.డి.సి ప్రొఫెసర్ జి.సోమ శేఖర, సి.ఈ డాక్టర్ కే.వి.ఎన్. రాజు, ఏ.సి.ఈ.డాక్టర్ బి. పద్మజ, ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే, హర్ష ప్రీతం దేవ్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ లతో బాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బేస్తవారిపేటలో దంచి కొట్టిన వర్షం



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, అక్టోబర్ 18)**

మండలంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. అల్పపీడనం కారణంగా ప్రకాశం జిల్లాలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఉరుములు, మెరుపులు లేకపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగలేదని స్థానిక ప్రజలు తెలిపారు. మండలంలోని వాగులు, వంకలు, నదీ పరివాహక ప్రాంతాల్లో జన సంచారం ఉండరాదని బేస్తవారిపేట మండల తహసిల్దార్ జితేంద్ర కుమార్, ఎస్ఐ రవీంద్రరెడ్డి తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు సూచన

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 18)**

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత సిలిండర్ల హామీని త్వరలో నెరవేర్చే దిశగా ప్రక్రియ ప్రారంభించినందున గ్యాస్ సిలిండర్ వినియోగదారులు అందరూ కేవైసీని అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని స్థాని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వినియోగదారులు అందరూ తమ గ్యాస్ కనెక్షన్ యొక్క బేసిక్ సేఫ్టీ చెక్ అప్ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా వినియోగదారులకు చేరుటకు పైన పేర్కొన్న ఈకేవైసీ, బీఎస్సీ సేఫ్టీ చెక్ చేయడానికి పొదిలి విశ్వనాధపురంలోని కరుణ ఇండెన్ గ్యాస్ ఆఫీస్ నందు కాని, మీ గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్‌ను కాని సంప్రదించిన యెడల వారు ఉచితంగా ఆన్‌లైన్‌లో అప్డేట్ చేస్తారన్నారు. పైన పేర్కొన్న వాటికి, ఎవరికీ కూడా ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

# గుండెపోటుతో దర్శి డిఈఈ మృతి

**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, అక్టోబర్ 18)**



పంచాయతీ రాజ్ దర్శి డిఈఈ ఆదిశేషు శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విధులకు హాజరైన డిఈఈ రాత్రికి దర్శి నుండి కనిగిరి వస్తుండగా కనిగిరి శివారు ప్రాంతంలో ఒక్క సారిగా గుండెపోటుకు గురయ్యారు. గమనించిన డ్రైవర్ కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్ళగా అప్పటికే ఆయన మృతి చెందారు. డిఈఈ ఆదిశేషు ఇటీవల వరకు కనిగిరి డిఈఈ గా పని చేశారు. బదిలీల్లో భాగంగా దర్శికి బదిలీ అయిన కనిగిరి నుండే రాకపోకలు సాగిస్తున్నారు. డిఈఈ మృతదేహాన్ని గుంటూరులోని ఆయన స్వగృహానికి తోటి అధికారులు తరలించారు. ఆదిశేషు మరణ వార్త తెలుసుకున్న దర్శి టిడిపి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిలు డిఈఈ మృతి పై సంతాపం తెలిపారు.

# బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యల

## సిఐ హజరత్తయ్య



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 18)**

ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల నిరోధక దినోత్సవం సందర్భంగా సాంత్వనా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం వలన ఆడపిల్లల జీవితం మీద దారుణమైన ప్రభావం ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే తెలియపరచాలని కోరారు. సంస్థ డైరెక్టర్ జయ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహం నేరం చట్ట ప్రకారం శిక బాల్య వివాహం చేసిన వారికి చేసుకున్న వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుంది తెలిపినారు. ఐసీడీఎస్‌సూపర్వైజర్ రిజ్వానమాట్లాడుతూ మీకు బాల్య వివాహాల వివరాలు తెలిసినట్లయితే వెంటనే మీ బాల్య వివాహాలు నిరోధక అధికారులను సంప్రదించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# డీఎస్సీకు ఉచిత శిక్షణ.. దరఖాస్తుల ఆహ్వానం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 18)**



ప్రభుత్వఉత్తర్వుల మేరకు డీఎస్సీ కోసం శిక్షణ తీసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి ఉచితంగా ప్రభుత్వమే శిక్షణ కల్పించేందుకు ముందుకు వచ్చిందని అర్హులైన వారు దరఖాస్తు చేసు కోవాలని మార్కాపురం సాంఘిక సంక్షేమ సహాయ అధికారి ఎన్.వి. అరుణకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ప్రాథమిక సైన్స్ విద్యను మెరుగుపరచడంపై వర్క్‌షాప్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), ఒంగోలులో జెడ్‌స్పేస్ ఉపయోగించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఏఆర్‌వీఆర్ టెక్నాలజీలతో ప్రాథమిక సైన్స్ విద్యను మెరుగుపరచడంపై వర్క్‌షాప్. 18.10.2024 న జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి అధ్యక్షత వహించగా, ఐడీఏ సొల్యూషన్ ప్రాజెక్ట్ మేనేజర్ శచిన్ మహేంద్రూ, ముంబై నుండి విచ్చేసి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఉదయం సెషన్‌లో, సచిన్ మహేంద్రూ జెడ్‌స్పేస్ లాప్‌టాప్‌ని ఎలా ఉపయోగించాలిలి, నిర్దిష్ట స్థలంలో ఎలా అసెంబుల్ చేయాలి, ఇన్‌స్టాల్ చేయాలి అనే విషయాలపై సిబ్బందికి వివరణ ఇచ్చారు. అంతేకాకుండా, జెడ్‌స్పేస్ లాప్‌టాప్‌తో ఎలా ఇంటరాక్ట్ అవ్వాలో వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌స్పేస్ లాప్‌టాప్ ప్రకాశం జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సైన్స్ అధ్యాపకులు జెడ్‌స్పేస్ ల్యాప్‌టాప్‌తో వర్క్‌షాప్‌లో పరస్పర చర్చలు జరిపారు. వర్క్‌షాప్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ జెడ్‌స్పేస్ లాప్‌టాప్‌ల వినియోగం విద్యార్థులకు ఉన్నత సాంకేతికతతో కూడిన చదువు, 3డీ అనుభవాలు అందించే విధంగా ఉంటుందని అన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థుల చదువును మరింత సృజనాత్మకంగా, అనుభవాత్మకంగా మార్చి వారిలో ఆసక్తిని పెంచుతుందని ఆమె అన్నారు. విద్యార్థులు కృత్రిమ మేధస్సు (ఏఐ) అభివృద్ధి మరియు చరిత్ర గురించి, అలాగే ఈ కంప్యూటర్ సైన్స్ రంగంలో ముఖ్యమైన మార్గదర్శకులు, ప్రభావవంతులు, మరియు సృష్టికర్తల గురించి నేర్చుకుంటారు. విద్యార్థులు కృత్రిమ స్వల్ప మేధస్సు (ఆర్టీఫిషియల్ నారో ఇంటిలిజెన్స్)కృత్రిమ సాధారణ మేధస్సు ( ఆర్టీఫిషియల్ జనరల్ ఇంటిలిజెన్స్) కృత్రిమ అతి మేధస్సు (ఆర్టీఫిషియల్ సూపర్ ఇంటిలిజెన్స్) మధ్య తేడాలను అర్థం చేసుకుంటారు. వారు రియాక్టివ్ మెషీన్లు, పరిమిత మెమరీ, మైండ్ థియరీ, స్వీయ అవగాహన గురించి నేర్చుకుంటారు. ఏఐ లోని యంత్రిక (మెచీన్‌లెర్నింగ్)ప్రపంచాన్ని, ఏఐ రోబోట్లు , వాటి విధులు, వాటి పనితీరు, లక్ష్యాలు వంటి విషయాలను పరిశీలిస్తారు. అలాగే అకడెమిక్ కొర్డినేటర్ డాక్టర్ ఏం.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ కోర్సు కృత్రిమ మేధస్సు యొక్క వాస్తవ జీవన అప్లికేషన్లకు ఉదాహరణలను అందిస్తుంది. ఏఐ సమాజానికి ఎలా సమస్యలను పరిష్కరిస్తుంది. ఉపయోగపడుతుంది అనే దానిపై దృష్టి సారిస్తుంది. నైతికత, గోప్యత , భద్రత వంటి అంశాల గురించి పరిశీలనలు జరుగుతాయి. సాంకేతికత యొక్క అనేక ఉదాహరణలు మరియు అనుభవాల ద్వారా విద్యార్థులు ప్రాయోగిక అవగాహనను పొందుతారు. కృత్రిమ మేధస్సు భవిష్యత్తుకు సంబంధించిన ప్రతిఫలాలు , ఇది మానవాళికి ఎలా ఉపయోగపడుతుందో వారు నేర్చుకుంటారు. విద్యార్థులు విస్తృత మరియు వినూత్నమైన వృత్తులకు పరిచయమవుతారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న స్థానిక కళాశాల అధ్యాపకులు అందరూ, ప్రకాశం జిల్లాలో ఉన్న వివిధ డిగ్రీ కళాశాల సైన్స్ అధ్యాపకులు చాలా సంతోషించారు. ఈ జెడ్‌స్పేస్ ల్యాప్‌టాప్ పరికరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు వ్యక్తపరిచారు. వారు అభిప్రాయపడ్డారు. ఇది విద్యా రంగంలో రేపు రాబోయే మార్పులకు దారితీసే మార్గదర్శిగా భావించబడుతోంది. ఎందుకంటే ఇది విద్యను మరింత సృష్టిపరమైన, ఆసక్తికరమైన విధంగా చేస్తుంది.

## నవోదయలో ఖాళీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

### జవహర్ నవోదయ ప్రిన్సిపల్ ఇంచార్జి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, అక్టోబర్ 18)

నవోదయలో 9, 11వ తరగతిలో ఖాళీ సీట్లకు 2025-26 విద్యా సంవత్సరానికి ఆన్లైన్లో దరఖాస్తులు కోరడం జరుగుతుందని నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలోని కృష్ణాపురం పియం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఇంచార్జి పి. శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. 2025- 26 విద్యాసంవత్సరానికి 9వ తరగతి మరియు పదకొండవ తరగతిలో ప్రవేశం కొరకు నవోదయ ముందుగా ఎంపిక పరీక్ష రాయవలసి ఉంటుందని ఎంపిక పరీక్ష రాసేందుకు ముందుగా ఆన్లైలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి 30-10-2024 చివరి తేదీ అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి








(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 18)

42వ డివిజన్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదానికి గురైన నివాసాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సాయం అందించారు. నెల్లూరు 42వ డివిజన్ కోటమిట్టలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిన కారణంగా నష్టపోయిన నివాసాన్ని నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. బాదితుడు ఫయాజ్ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొంత సహాయం అందించారు. ఎలాంటి కష్టం వచ్చినా పేదలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని ,వైసిపి నాయకులు జాహిద్ ,సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్, అత్తహర్, షకీల్, పార్టీసీనియర్ నాయకులు కోటీశ్వర్‌రెడ్డి , శేషు, తౌఫిక్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్రిపూడి కోనేరుతో పొంచి ఉన్న ప్రమాదం

### జిల్లా కలెక్టర్ స్వయంగా చెప్పినా స్పందించని కొండేపి ఆర్ అండ్ బి శాఖ అధికారులు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, అక్టోబర్ 18)

మర్రిపూడి మండల కేంద్రమైన మర్రిపూడి బస్టాండ్ సెంటర్ కి 100 మీటర్ దూరంలో ఆర్ అండ్ బి రహదారి పక్కనే తాతల కాలం నాటి కోనేరుతో ప్రమాదం పొంచి ఉంది. గత నాలుగు నెలల క్రితం అప్పటి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్వయంగా కోనేరును సందర్శించి ప్రమాదంలో ఉన్న రహదారిని స్వయంగా చూసి కొండపి ఆర్‌అండ్‌బి శాఖ అధికారులకు మరమ్మత్తు పనులు చేయమని ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ చెబితే మేము చేయాలా అన్న రీతిలో ఆర్‌అండ్‌బి అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారు. కలెక్టర్ బదిలీ అయిపోయారు నూతనంగా వచ్చిన కలెక్టర్ కు ఏమీ తెలియదులే అన్న భావనలో వారిలో స్పష్టంగా కనిపిస్తుంది. అయితే ఇక్కడ మరో ప్రచారం కూడా సాగుతోంది. రహదారికి మైనర్ రిపేర్ పనులు చేయకుండానే బిల్లులు అధికారులు చేసుకున్నారనే ప్రచారం సాగుతోంది. మరి వాస్తవాలు ఏమిటో తెలియాలంటే నూతన కలెక్టర్ దృష్టి సారించాల్సిందేనని ప్రజలు అంటున్నారు. మరి నూతన కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో చూద్దాం మరి.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్

### పంపిణీ చేసిన యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 18)

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలి కొండ పల్లెలో 10వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు అవసరమైన హిందీ స్టడీ మెటీరియల్స్‌ను హిందీ ఉపాధ్యాయులు , యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులు ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి వరలక్ష్మమ్మ అధ్యక్షతన శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగ పరుచుకొని బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష్య సాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. ప్రతి సంవత్సరం తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్స్, ఉచిత పరీక్ష ఫీజులు, విద్యాసామాగ్రి, విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, క్రీడా వస్తువులు, ఆర్థిక సహాయం మొదలైన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి వరలక్ష్మమ్మ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని దాతను అభినందించగా, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్ సర్దుబాటు చార్జీల విధానాన్ని మానుకోవాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 18)

కంభం విద్యుత్ సబ్ స్టేషన్‌లో మండల సిపిఎం నాయకులు విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు పెట్టరాదని ప్రజలపై అదనపు భారాన్ని తగ్గించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రజలపై భారాన్ని మోపము అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి చార్జీలు తగ్గించకపోగా అనేక రకాలుగా ప్రజలపై అదనపు భారాన్ని మోపుతుందన్నారు. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. అసలే కరువు, వరదలు, విషజ్వరాలు, రోగాలతో ప్రజలు విలవిలలాడుతున్న ఈ పరిస్థితులలో ప్రజలకు ఉపశమనం కల్పించకపోగా గత ప్రభుత్వం మాదిరిగానే 2022-2023,2023-2024 సంవత్సరాలకి సంభందించి రూ.20 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. ఎప్పుడో వాళ్ళు కొన్న విద్యుత్‌కు ఇప్పుడు అదనపు చార్జీలు వేసి వసూలు చేయడం సరైన పద్దతి కాదన్నారు. వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ అని చెప్పి పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు పెట్టి స్మార్ట్‌గా దోపిడీ చేసే విధానాన్ని కేంద్రప్రభుత్వం రూపొందించి రాష్ట్రాలకు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రప్రభుత్వం ఆ భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తుందని, ఇకనైనా రాష్ట్రప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపకుండా విద్యుత్ సర్దుబాటు చార్జీల విధానాన్ని రద్దు చేయాలని, ట్రూ ఆఫ్ చార్జీల వసూలు నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టరాదని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు తిరుపతిరావు, అన్వర్, దానం పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలు ఆకాశానికి అంటుతున్నాయి

### ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 18)

కొత్త ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులు,కూరగాయల రేట్లు పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్నారని వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రభుత్వానికి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు ఎంతసేపటికి మద్యానికి రేట్లు తగ్గించామని చెబుతున్నారు తప్ప నిత్యం ప్రజలు ఉపయోగించుకుని నిత్యవసర సరుకులు రేట్లు పెరుగుదలపై దృష్టి పెట్టకపోవడం దారుణమని అన్నారు కిలో వంద రూపాయలు ఉన్న నూనె ఈరోజు 125 పెరిగినదని అలాగే ప్రతి ఒక్క వస్తువుపై రేట్లు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఏమి కొనేటట్టు లేదు ఏమి తినేటట్టు లేదన్నట్లుగా ప్రస్తుత పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే నిత్యవసర సరుకుల రేట్లు పెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని మిరియం శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## మంచి వైద్య సేవలు అందించి ప్రజల మన్నలు పొందాలి

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి వైద్య సేవలు అందించి ప్రజల మన్నలను పొందాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. నగరంలోని సుందరయ్య భవన్ రోడ్‌లో నూతనంగా నిర్మించిన స్నేహ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యశాల నందు ఆయన ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పలు విభాగాలను ఆయన ప్రారంభించారు. న్యూరాలజీ విభాగం ఒంగోలులో ఏర్పాటు చేశారని ప్రజలు స్నేహ వైద్యశాలను సందర్శించి వైద్య సహాయం పొందాలన్నారు. సుందరయ్య భవన్ రోడ్డు అంటేనే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది హాస్పిటల్స్ అని అన్నారు. వైద్యరంగంలో అనుభవం ఉన్నటువంటి డాక్టర్లు మంచి సేవలు అందించి ప్రజలకు నమ్మకం కలిగేలా పని చేయాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, డాక్టర్ సాయి స్నేహ, డాక్టర్ శరత్, నగర మేయర్ గంగాడ సుజాత, ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, డాక్టర్ వెంకట కృష్ణయ్య, డాక్టర్ శ్రీమన్నారాయణ, డాక్టర్ హిమ బిందు, తదితరులు పాల్గొన్నారు.

## మానవతా వాది పల్నాటి నాగేశ్వరరావు వర్ధంతి వేడుకల్లో వక్తలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

సీనియర్ జర్నలిస్టు పల్నాటి నాగేశ్వరరావు మానవతా వాది అని ఏపి ఈజేయు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి అన్నారు. ఒంగోలు పట్టణంలోని ఎంసీఏ భవన్ నందు శుక్రవారం జరిగిన పల్నాటి నాగేశ్వరరావు వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపి ఈజేయు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సేవకుడు, జర్నలిస్టు, మానవతావాది స్వర్గీయ పలనాటి నాగేశ్వరావుకు ఏపీ ఈజేయు కు ఎనలేని అనుబంధం ఉందని దానిలో అతను ఒక వ్యవస్థాపక అధ్యక్షుడు అని అతని సేవలు మరువలేనిమనీ కొనియాడారు. నాగేశ్వరరావు మన మధ్య లేకపోయినా మనందరి అభివృద్ధిని కోరుకునే వ్యక్తి అని అన్నారు. ఆయన చేసిన సేవలు నేటికీ ఎవరు మరువలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈజేయు ప్రధాన కార్యదర్శి ఈర్ల శ్రీనివాసరావు, సంజీవరావు, మంకాల రామకృష్ణ, బొడ్డు శ్రీనివాసరావు, జోగి శ్రీనివాసరావు, ఎస్కే కాలేజ్ షావలి, కోరుకొండ సుబ్బారావు, ఆనంద్, పల్నాటి నాగేశ్వరరావు చిన్ననాటి మిత్రుడు శ్రీనివాసులు, బాషా, కలల దండోరా ఎడిటర్ అంగల కుర్తి ప్రసాద్, తదితరులు పాల్గొని నాగేశ్వరరావును గుర్తుచేసుకొని ఘన నివాళులర్పించారు.

# వికాస్ హాస్పిటల్స్ గుంటూరు వారి ఒంగోలు వెంకట రమణ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో వాస్క్యులర్ సర్జరీ సేవలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

నగరంలోని ప్రముఖ వెంకట రమణ నర్సింగ్ హోమ్ నందు వికాస్ హాస్పిటల్స్ వారిచే వాస్క్యులర్ సర్జరీ సేవలు ప్రారంభించారు. ఈ వాస్క్యులర్ సర్జరీ సేవలు వికాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గుంటూరు నందు అన్ని సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తూ ముఖ్యంగా నిరంతరం వాస్క్యులర్ సర్జన్ అందుబాటులో ఉన్నారని చెప్పి డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్య సేవ ద్వారా వాస్క్యులర్ సేవలు వెరికోస్ వెయిన్స్, ఏవీ ఫిస్టులా, డయాబెటిక్ ఫుట్ అల్సర్, ఎండో వాస్క్యులర్ చేస్తున్నామని ఆ సంస్థ సీఈఓ నరసింహ మూర్తి సాతులూరి తెలిపారు. ఇంతకముందు ప్రకాశం జిల్లాలో దాదాపు 7 సంవత్సరాలు పని చేసిన అనుభవంతో వాస్క్యులర్ సర్జరీ సేవలకు ఇక్కడ ప్రకాశం జిల్లా ప్రజలు ఇబ్బంది పడటం చూసి, ఈ ఇబ్బందులను ఎలా అయిన పరిష్కరించాలి, వాస్క్యులర్ సేవలు ఇక్కడ ప్రజలకు అందిచాలి అనే ఉద్దేశంతో వెంకట రమణ హాస్పిటల్ యం.డి డాక్టర్ సీతా రామయ్యని, డాక్టర్ చంద్ర శేఖర్ ,డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరిని కలవటం జరిగినది అని వారు సానుకూలంగా స్పందించి ఈ అవకాశం ఇచ్చినందుకు వారికి ధన్యవాదములు తెలియపరిచారు. ఇంతకుముందు వాస్క్యులర్ సర్జరీ సేవలకు చెన్నె కాని బెంగుళూరు కాని హైదరాబాద్ కాని విజయవాడ వెళ్లి పేషంట్స్ లాజిస్టిక్ ద్వారా ఇబ్బంది పడటం ,ఖర్చు కూడా ఎక్కువగా ఉండటం వలన పేషంట్స్ ఈ వాస్క్యులర్ సేవలు అంత విరివిగా లేవనివెంకట రమణ హాస్పిటల్స్ నందు ఈ వాస్క్యులర్ సేవలు ప్రతి నెల మొదటి , 3 వ శుక్రవారం అందుబాటులో కలదు అని ఈ సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ సీతారామయ్య తెలియపరిచారు. డాక్టర్ సురేంద్ర నాగులపాటి మాట్లాడుతూ వాస్క్యులర్ వెయిన్స్, సీటీవీఎస్సర్జరీఇండియాలోనే అత్యంత ప్రముకమైన (మేదాంత – ది మెడిసిటి ఢిల్లీ ) నందు 2 సంవత్సంనాలు పని చేసి ఇప్పుడు గుంటూరు వికాస్ హాస్పిటల్స్ నందు వారి సేవలు అందిస్తున్నామని లేజర్ ట్రీట్మెంట్ వెరికోస్ వెయిన్స్ ద్వారా సేవలు అందిస్తున్నామని, మానని పుండ్లుకి, డయాబెటిస్ వాళ్ళ వచ్చే రకరకాల సమస్యలు గ్యాంగ్రీన్, ఏవీ ఫిస్తుల వంటి ఇబ్బందులకు సేవలు అందిస్తున్నామని తెలియపరిచారు. ఈ సదవకాశాన్ని ఈ ప్రకాశం జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ సురేంద్ర నాగులపాటితెలిపారు. ఈ మీడియా సమావేశము నందు డాక్టర్ సీత రామయ్య , డాక్టర్ చంద్ర శేఖర్ ,డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి , డాక్టర్ సురేంద్ర నాగులపాటి వికాస్ హాస్పిటల్స్ సీఈఓ నరసింహ మూర్తి ,మార్కెటింగ్ సిబ్బంది వికాస్ హాస్పిటల్స్, వెంకట రమణ నర్సింగ్ హోమ్ పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

### సిపిఎం నిరసన




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 18)

సర్దుబాటు చార్జీలను, ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలను, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం. గత ప్రభుత్వము పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, 2023 24 సంవత్సరం సర్దుబాటు చార్జీలకు వసూలు చేయాలనేటువంటి విధానాన్ని మానుకోవాలని, సుమారు 11 వేల కోట్ల రూపాయలు సర్దుబాటు పేరుతో ప్రజలపై భారాలు మోపెటటువంటి విధానాన్ని విరమించుకోవాలని,పెంచిన విద్యుత్ చార్జీలను, సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, ట్రూ ఆఫ్ చార్జీలను ఆపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టాలనేటువంటి ఆలోచన విధానాన్ని మానుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జవాజి రాజు, షేక్ నన్నేసా, పిట్ల లక్ష్మయ్య, జే నాగరాజు, జి విక్టర్ , లోకేష్, మల్లికార్జున రావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్ , అక్టోబర్ 18)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీలలో డ్రైనేజీ కాలువలు లేని చోట్ల నూతన డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని శివనగర్ కాలనీలో ఇటీవల వర్షాలకు మట్టి డ్రైనేజీల్లో వ్యర్థాలు పేరుకుపోయి డ్రైనేజీ నీరు రోడ్లపైకి ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతూ ఉండడంతో స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్మన్ శుక్రవారం శివనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందిచే డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివనగర్ కాలనీలో, శివారు కాలనీలో బట్టి డ్రైనేజీ కాలువలు ఉన్న ప్రదేశాల్లో నూతనంగా సిమెంట్ డ్రైనేజీ కాలువల నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామని, ప్రజలకు డ్రైనేజీ సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, సచివాలయ శానిటేషన్ సెక్రటరీ రెహమతుల్లా, వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

## ములుమూడిపల్లె పండగలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 18)



నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని ములుమూడి గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ములుమూడి గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో సి.సి. డ్రైన్ పనులకు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల పిలుపుమేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజులపాటు పల్లె పండగ కార్యక్రమం ఉంటుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 18 గ్రామాల్లో 2 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు,డ్రెయిన్లు మరియు మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నాం అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు.నెల్లూరు రూరల్ నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారు అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయటమే మా జెండా – అజెండా అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎం.పీ.పీ. బూడిద విజయ్ కుమార్ యాదవ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ అల్లా భక్షు, సర్పంచ్ కుండా కరుణాకర్, మండల కోఆప్షన్ మెంబర్ మీరా మోహిద్దీన్, ఎం.పీ.టీ.సీ. ఝాన్సి, ఎం.పీ.డీ.ఓ. శైలేంద్ర కుమార్, అట్ల నరసయ్య, పులి రాంగోపాల్, ఉపసర్పంచ్ మన్సూర్, అంజయ్య, మస్తాన్, సోడెం భాస్కర్, దుబ్బుగుంట కిష్టయ్య, పవన్, ఆరీఫ్, మురళిరెడ్డి, వెంకురెడ్డి, రమణయ్య, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలపై కరెంటు సర్ చార్జీలు ఉపసంహరించుకోవాలి




### బడుగు వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 18)

మండల కేంద్రంలోని తిమ్మారెడ్డి పల్లె సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ వినియోగదారుడుపై రాష్ట్ర ప్రభుత్వం సర్ చార్జీలు పేరుతో అదనపు భారాన్ని వేయడాన్ని ఉపసంహరించుకోవాలని హనుమంతునిపాడు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డిపల్లి సబ్ స్టేషన్ ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై గతంలో చెల్లించిన బిల్లులకు సంబంధించి ఇప్పుడు అదనపు వడ్డన వేయడమేంటని ప్రశ్నించారు. గతంలో విద్యుత్తు వినియోగించుకున్న వినియోగదారుడు బిల్లులు కట్టారని కట్టిన బిల్లులు కూడా సర్ చార్జీల పేరుతోటి వివిధ సుంకాల పేరుతోటి అదనపు భారాలను వేయడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం కూడా వినియోగదారులపై సర్ చార్జీల పేరుతో అదనప బాదుడు విధించారని దీనిపై నేటి ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకత్వం ప్రశ్నించడం ఆందోళన చేయడం వివిద రూపాల్లో ప్రభుత్వాన్ని నిలవేయడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు మరి ఈ ప్రభుత్వం చేస్తున్నది గత ప్రభుత్వం చేస్తున్నది ఒకే విధానమని మార్పు ఎక్కడ ప్రారంభమైందని ప్రశ్నించారు. మంచి ప్రభుత్వం పేదలపై భారాన్ని వేసి వాళ్ళ నడ్డి విరిచి జోబులకు చిల్లులు పెట్టి వసూలు చేస్తదా అని ప్రశ్నించారు ఎన్నికల సందర్భంలో పేదలపై ఎలాంటి భారాలు వేయమని పేదల సంక్షేమం కోసం పరిపాలన సాగిస్తామని చెప్పినటువంటి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి ఉచ్చులో చిక్కుకొని కేంద్రం చెప్పినటువంటి పద్ధతులతో ప్రజలపై వివిధ రూపాల్లో అదనపు పన్నులు వసూలు చేయడాన్ని వీరు తీవ్రంగా ఖండించారు తక్షణమే ప్రజలపై వేస్తున్న భారాలు ఉపసంహరించడంతోపాటు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను కట్టడి చేసి పేదలకు అనుకూలమైనటువంటి విధానాలను రూపొందించాలని డిమాండ్ చేశారు పేదోని పొట్ట కొట్టి కూలి నాలి చేసి శ్రమ ద్వారా వచ్చిన డబ్బులు లాక్కుండే పద్ధతులను ఉపసంహరించుకొని పేదోడి కడుపుకి కాస్త తిండి పెట్టే మార్గాలను ఆలోచించాలని పస్తులతో తో చంపే పద్ధతులను ప్రవేశపెట్టొద్దని వ్యవసాయ రంగంపై విద్యుత్తు ప్రభావం పడుతుందని వ్యవసాయ రంగాన్ని కాపాడి ప్రజలపై అదనపు భారాలు వేయకుండా మంచి ప్రభుత్వం ప్రజల నుండి అనిపించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కత్తి ఏబు, గురునాథం, రాములు ,జక్కుల రమేష్ ,కూడలి వెంకటేశ్వర్లు తోపాటు స్థానిక పేద రైతుల పాల్గొన్నారు.

## ఆలూరు సింగయ్య మృతికి నివాళి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 18)




మండలంలోని భీమవరం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు, మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి మంచి సీనియర్ నాయకుడు గా సేవలు అందించిన ఆలూరు సింగయ్య ,స్వర్గస్తు లైనారని తెలిసి, భౌతిక గాయని స్థానిక నాయకులు చీమకుర్తి కృష్ణారెడ్డితో కలిసి ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, మండల కో–ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖాదర్ భాషా స్థానిక వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు సుబ్బారావు, అనురాధ, కలిసి పార్థివదేహాన్నికి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబానికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## టీడీపీ సమావేశంలో పాల్గొన్న మాగుంట





(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, అక్టోబర్ 18)

మంగళగిరిలోని టి.డి.పి. జాతీయ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## 42వ డివిజన్‌లో పర్యటించిన నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 18)

నెల్లూరు నగరంలో 42 వ డివిజన్ లోని కోటమిట్ట ప్రాంతంలో ఖలీల్ అహ్మద్ , హంజా హుస్సేనీ , అతహార్‌తో పాటు నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పర్యటించారు.స్థానిక కార్పొరేటర్ కరిముల్లా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో మాట్లాడారు. 43వ డివిజన్ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్ కార్యాలయాన్ని సందర్శించి.. ఇటీవల వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న వైసిపి కార్యకర్తలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తనతో పాటు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని వైసిపి నాయకులు అత్తహర్, షకీల్, పార్టీ సీనియర్ నాయకులు కోటీశ్వర్ రెడ్డి , శేషు, తౌఫిక్ తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంఆర్పిఎస్ కనిగిరి నియోజకవర్గ కో ఇంచార్జ్ జేపీ రాజ్ మాదిగ



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, అక్టోబర్ 18)



మండలంలోని వదిలి చెరువు గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్త అయిన జె జె ఆదాము గుండెపోటుతో అకాల మరణం చెందారు. శుక్రవారం సాయంత్రం మూడు గంటల నుండి అంత్యక్రియ కార్యక్రమాల్లో చుట్టుపక్కల ఉన్నావ్ పలు గ్రామాల నుంచి రక్తసంబంధీకులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆయన జీవించినంత కాలం ఒకరికి ఏ హాని కలగజేయకుండా నిరంతరం ఓదార్పుతో గ్రామ ప్రజలను చైతన్య పరుస్తూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ జేపీ రాజు మాదిగ పాల్గొని ఆయన మాట్లాడుతూ జే ఆదామ్ అకాల మృతి ఎమ్మార్పీఎస్‌కు ఎంతో తీరని లోటు అన్నారు. తన గ్రామంలో అందరికి అనుకూలంగా ప్రవర్తిస్తూ మంచి, చెడులు చెబుతూ ఆయన ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ఆయన నైజాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తగరం ఏసు మాదిగ, కాటిపోగు బర్నయ మాదిగ ,చాగలమరి యోహాన్ మాదిగ ,జే గాబ్రెల్ జేఆర్వోన్ మాదిగ, తగరం దేవయ్య మాదిగ ,తగరం రమేష్ మాదిగ ,తగరం రమేష్ మాదిగ,ముంబై నుండి వచ్చిన జే ఆనోక్ శేఖం, జె శేఖర్, రవి ,యేసు పోగు జోసెఫ్ ,తగరం ఏసేపు, జొన్నలగడ్డ యాకోబు, ఏసుదాస్, కార్యకర్తలు, సంఘ పెద్దలు గ్రామ పెద్దలు, మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు అంతిమ వీడ్కోలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలి




## ఎస్సీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి
## ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలి
## కార్పొరేషన్లను పునరుద్దించాలి
## చంద్రబాబు ఎన్నికల హామీలను అమలు చేయాలి
## దళితనేత నీలం నాగేంద్రరావు డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 18)**

చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఎస్సీ ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలని బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత మహాసభ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో నీలం మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటికీ ఐదు నెలలు గడుస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకటి కూడా అమలు చేయలేదని అన్నారు. జగన్ ప్రభుత్వం లో ఉన్న వృద్ధాప్య, వితంతు పెన్షన్లు తప్పక కొత్త పెన్షన్లు ఒక్కటి కూడా మంజూరు చేయలేదన్నారు. అలాగే ఎన్నికల్లో హామీ ఇచ్చినటువంటి ఎస్సీ ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఓట్లు వేయించుకొని ఆ ప్రస్తావని తీసుకురావడం లేదు అన్నారు. 2023 తో ముగిసిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాను ఆర్డినెన్స్ తెచ్చేరే గాని అసెంబ్లీలో బిల్లుగా తేలేదు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీల ఆర్థిక అభివృద్ధికి ప్రవేశపెట్టిన బిసి కార్పొరేషన్లను మాటే చంద్రబాబు మరిచారన్నారు. మనువాద బిజెపి మోడీ కి గొడుగు పడుతున్న చంద్రబాబు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల పేరిట అగ్రకులాలకు 10 శాతం ఉద్యోగాలు మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు దోచిపెడుతున్నారు అన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ చేయటానికి ఉ విల్లు ఊరుతున్న చంద్రబాబు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టర్ను భర్తీ చేయడానికి కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూచికత్తుగా ఉండి ఎస్సీ ఎస్టీ బీసీ నిరుద్యోగులకు బ్యాంకులతో సంబంధం లేకుండా ఇచ్చే ఎన్ ఎఫ్ సి ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి, పథకాలను చంద్రబాబు కేంద్ర ప్రభుత్వం నుండి తేకుండా కాలం గడుపుతున్నారు. గతంలో ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు కోసం జిల్లాకు ఇద్దరు చొప్పున డీఎస్పీలుఉండే వారని కానీ నేడు ఏ జిల్లాలో కూడా ఎస్సీ ఎస్టీ డిఎస్పీ లను నియమించలేదన్నారు. చేగువేరా ,కారల్ మార్క్స్, అంబేద్కర్ నాకు ఆదర్శం అంటూ సినీ డైలాగులు చెప్పిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేనను బిజెపి భజన సేనగా మార్చి తాను సనాతన స్టార్ గా మారిపోయాడన్నారు. దమ్ముంటే పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా దళితుడిని నియమించేలా చంద్రబాబు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు. ఈ సమావేశంలో దళిత మహాసభ నాయకుడు మాచవరపు జూలియన్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో కొత్తగా సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా గత ప్రభుత్వంలో తీసుకున్న రుణాల రికవరీ పేరిట దళితులను వేధిస్తున్నారన్నారు.

కూటమి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టి కేసులు నమోదు చేయవద్దు అని చెప్పునట్లుగా కనబడుతుంది అన్నారు. రెడ్ బుక్ పేరిట లోకేష్ కక్షపూరిత పాలన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పోలీస్ అధికారులు పోస్టింగ్ లు అన్ని మంగళగిరి లోకేష్ కార్యాలయంలో స్క్రీనింగ్ కమిటీ పేరిట కలెక్షన్ ఇచ్చిన వారికి పోస్టింగ్ వేస్తున్నారు అన్నారు. చీరాల ఎమ్మెల్యే తన కులానికి సంబంధించిన డీఎస్పీని నియమించాలని లోకేష్ కి చెప్పినందునే ఆ వర్గానికి చెందిన డీఎస్పీ దొరక్క ఐదు నెలల నుండి డిఎస్పి పోస్ట్ ఖాళీగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన గిరిజన వేదిక అధ్యక్షులు గంటా సుబ్బారావు , మెరిగ రమేష్ బాబు,మాల మహానాడు కార్యదర్శి కసుకుర్తి రాజు ఎరుకుల నాయకులు కోటి తదితరులు పాల్గొన్నారు.

---

# బెంబేలెత్తిస్తున్న భౌభౌలు...



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 18)**

పట్టణంలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. పట్టణంలో ఏ వార్డులో చూసినా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ పాదాచార్యులు వాహనాచోదకుల వెంటపడి దాడి చేస్తున్నాయి. ఇటీవల కాలంలో మార్కాపురం పట్టణంలో సుమారు 20 మందికి పైగా సునకాల దాడిలో గాయపడి ఆసుపత్రుల పాలయ్యారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మార్కాపురం పట్టణంలో అధికంగా పూల సుబ్బయ్య కాలనీ రహదారిలో పదిమందికి పైగా దాడికి గురయ్యారు. శుక్రవారం దోర్నాల బస్టాండ్ ట్విల్స్ బట్టల షాప్ సమీపంలో కుక్కలు వాహనదారులను వెంటాడినాయి. మార్కాపురం పట్టణంలో సుమారు కుక్కలు 1250 పైగా ఉన్నట్లు గతంలో గుర్తించారు. వీటితోపాటు ఆవుల బెడద కూడా ట్రాఫిక్కు ఎక్కువ ఇబ్బంది కలిగిస్తున్నాయి. పట్టణంలో వీటివల్ల ట్రాఫిక్ సమస్యలకు అంతరాయం కలిగిస్తున్నాయి.

**అధికారుల తీరుపై విమర్శలు**

పట్టణంలో కుక్క కాటు బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. వీధి కుక్కల సంఖ్యను నియంత్రించాల్సిన మున్సిపల్ అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదు వీధి కుక్కలను గుర్తించి వాటికి కుటుంబాన్నియంత్రణ చికిత్సలు చేయించి అనంతరం రేబిస్ టికాలను వేయించాలి. కానీ ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వీధి సునకాలు బెడద అధికమైంది.

---

# విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలి

## సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో

## ఒంగోలు విద్యుత్ భవన్ ఎస్ఇ కార్యాలయం వద్ద నిరసన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)**

విద్యుత్ సర్దుబాటు చార్జీల ను రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని కోరుతూ సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు విద్యుత్ భవన్ ఎస్ ఇ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి యస్.డి హాని ఫ్ ఒకవైపు నిత్యవసర వస్తువులు ధరలు నింగి నంటుతున్నాయి. మరోవైపు కరువు వరదలు వ్యాధులు వెంటాడుతున్నాయి ఈ స్థితిలో ప్రజలకు ఉపశమనం కలిగించకపోగా గత ప్రభుత్వం పద్ధతిలోనే విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట 2022 – 23 సంవత్సరానికి సంబంధించి 8113 కోట్లు 2023– 24 కు సంబంధించి 11 వేల కోట్ల పైగా భారాలు ప్రజలపై మోపుతున్నారు. వీటిని రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఈరోజు ఈఆర్సీ ఎదుట చార్జీలపై ప్రజల అభిప్రాయాన్ని స్వీకరిస్తుంది. ప్రజలు వ్యతిరేకించిన చార్జీలు విధిస్తున్నారు.బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ప్రతిపక్షంలో టిడిపి ఉన్నప్పుడు నిర్వహించారు ఇప్పుడు ప్రభుత్వం వచ్చాక ప్రజలపై భారాలు మొదలు పెట్టాడు విద్యుత్ రంగంలో ప్రజా వ్యతిరేక సంస్కరణ వలన ఈ భారాలు విధిస్తున్నారు కార్పొరేట్ కంపెనీలు లాభ పడుతున్నాయి ప్రజలు నష్టపోతున్నారు. ఈ విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ట్రూఅప్చార్జీలు సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపివేయాలని సర్దుబాటు చార్జీల విధానాన్ని రద్దు కావాలని స్మార్ట్ మీటర్లు పెట్టరాదని కోరారు .ఈ కార్యక్రమానికి సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జీ రమేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు బాలకోటయ్య, బి రఘురాం, కే రమాదేవి, జి శ్రీనివాసులు, పి కల్పన, నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్‌డి హుస్సేన్, తంగిరాల మహేష్, బివి రావు, తదితరులు పాల్గొన్నారు.

---

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసిపి ఇన్చార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 18)**

కనిగిరి పట్టణం వైసిపి నాయకులు కంటు గురవయ్య రోశమ్మల కుమారుడు కంటు హరి ప్రసాద్ వెడ్స్ నందిని ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చింతం శీను,వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్,అరుణోదర్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వైసీపీ నాయకుల గొబ్బెళ్ల శీను,రాజశేఖర్ రెడ్డి, చిన్ని గారి కొండలు, తదితరులు, పాల్గొన్నారు.

---

# పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధి

## తడ ఎంపీడీవో విజయ్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, అక్టోబర్ 18)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెడుతుందని మహాత్మా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తడ ఎంపీడీవో విజయ్ కుమార్ పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా తడ మండల పరిధిలోని కాదలూరు పంచాయతీ కట్టవ గ్రామంలో 20 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో 500 మీటర్ల సిమెంట్ రోడ్డు వేసేందుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్ కుమార్ మాట్లాడుతూ తడ మండలంలోని అన్ని గ్రామాలకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రెండు కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో ప్రారంభించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం జనవరి నెలకి పూర్తయ్యే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాదలూరు మాజీ సర్పంచ్ చంద్రయ్య, కాదలూరు సర్పంచ్ రామ్మూర్తి, తిరువూరు బాబురెడ్డి, పంచాయతీ కార్యదర్శి మస్తాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

---

# త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో మాగుంట రాఘవరెడ్డి ప్రత్యేక పూజలు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 18)**

శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి, బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయలో శుక్రవారం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు యువనేత మాగుంట రాఘవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనస్వాగతం పలికారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర, జిల్లా స్థాయి దిశా కమిటీ సమావేశాలను నిర్వహించండి

## కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సెక్రటరీని కలిసిన తిరుపతి ఎంపీ డాగురుమూర్తి



**(షణ్ముఖ వెలుగు, తిరుపతి, అక్టోబర్ 18)**

రాష్ట్రంలో రాష్ట్ర, జిల్లా స్థాయి దిశా కమిటీ సమావేశాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సెక్రటరీ శైలేష్ కుమార్ సింగ్ ని కలిశారు. ఆమోదించబడిన ప్రాజెక్టలను సకాలంలో అమలు చేయడం తోపాటుగా చర్చల సమయంలో లేవనెత్తిన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో దిశా సమావేశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని ఎంపీ డాక్టర్ గురుమూర్తి అన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి వంటి రంగాలలో సవాళ్లను ఎదుర్కోవటానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని అందువల్ల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర, జిల్లా స్థాయి దిశ సమావేశాలను వీలైనంత త్వరగా నిర్వహించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి తెలియజేసారు.

# నాయుడుపేట స్వర్ణముఖి నదిలో జలకళ

## సముద్రంలా తలపిస్తున్న స్వర్ణముఖి వీక్షిస్తున్న పర్యావరణ ప్రేమికులు



**(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 18)**

మూడు రోజుల నుంచి భారీ వర్షం కురవడంతో స్వర్ణముఖి నదికి నీళు ప్రవహించడం జరిగింది. ఎడారిని తలపిస్తున్న స్వర్ణమ్మకి ఇప్పుడు నీరు ప్రవహించడంతో కొత్త వాతావరణం సంతరించుకుంది.. దీన్ని చూడడానికి పెద్దలు చిన్నలు మరియు పర్యావరణ ప్రేమికులు. వంతెన పై నిలబడుకుని వీక్షిస్తూ సెల్ఫీలు తీసుకుంటూ ఆనందాన్ని పొందుతున్నారు. చాలా సంవత్సరాల తర్వాత స్వర్ణముఖి నీరు రావడంతో నాయుడుపేట పట్టణ ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# ప్రమాదకరంగా గుంత



**(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 18)**

నాయుడుపేట నుంచి మల్లాం తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారిలో పుదూరు వద్ద నడి రోడ్డుపై పెద్దగుంత ఏర్పడింది. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. గుంత కారణంగా ప్రమాదాలు జరగక ముందే తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

---

# నేడు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ ఏ రవి కుమార్ జిల్లాలో పర్యటన

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 18)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ ఎ. రవి కుమార్ జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ మండలం మొగళ్లపాలెంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని శాప్ చైర్మన్ పరిశీలిస్తారు. అనంతరం నెల్లూరు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియాన్ని సందర్శించి జిల్లా స్పోర్ట్ అథారిటీ కార్యాలయాన్ని పరిశీలించి ఉద్యోగులతో మాట్లాడతారు. అనంతరం తిరుపతికి బయలుదేరివెళతారు.

# బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలి

## కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధనరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 18)**

కనిగిరి డివిజన్‌లో బాల్య వివాహాలు చేయకుండా అందరికీ అవగాహన కల్పించాలని అధికారులను కనిగిరి ఆర్.డి.ఓ కేశవర్ధన రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కనిగిరి ఆర్‌డిఓ కార్యాలయం నందు బాల్య వివాహాల నివారణకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహం జరుగుతున్నట్టు తెలిసిన వెంటనే పోలీసులకు రిపోర్టు ఇవ్వాలని సూచించారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ, అంగన్‌వాడీ,గ్రామ సచివాలయంలోని మహిళా పోలీసులు బాల్య వివాహాలపై నిఘా పెట్టాలన్నారు. పాఠశాలల్లో బాలబాలికలకు బాల్య వివాహాల నిషేధ చట్టం,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,అత్యవసర ఫోన్ 112 పై అవగాహన కల్పించాలన్నారు.పట్టణ గ్రామాలలో స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో చర్చించాలన్నారు. రెవెన్యూ,పోలీస్,న్యాయ సేవాధికార సంస్థ,డీఆర్‌డీఏ,మెప్మా,ఐ.సి.డి.ఎస్ అధికారులు, ఎన్‌జిఓల సమన్వయంతో బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, సిడిపిఓ సరోజిని, ఐసిడిఎస్ సూపవైజర్లు పద్మజ, మల్లేశ్వరి, ధనలక్ష్మి, ఐసిడిఎస్ కోఆర్డినేటర్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్, మండల న్యాయసేవాధికార సంస్థ పారాలీగల్ వాలంటీర్‌లు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయా నిధి అందజేత

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 18)**

బల్లికురవ మండలం లో తీవ్రఅనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర చికిత్స అవసరమైన అద్దంకి నియోజకవర్గంలోని 4 గురుకి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఫారసు మేరకు ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.7,60,200 చెక్కును లబ్ధిదారులకు మంత్రి అందజేశారు.



# కాలువలపై ఆక్రమణలు తొలిగించాలి

## ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు ఈ రోజు నగర పరిధిలో ని గుత్తికొండ వారి పాలెం వద్ద గల సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ , వేస్ట్ డంప్ యార్డ్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమీషనర్ కె. వెంకటేశ్వరరావు నగర పాలక సంస్థ పరిధిలోని 15 ఎమ్మెల్డీ సామర్థ్యం ఉన్న సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మొత్తం పరిశీలించి , దాన్ని నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధుల నుంచి ప్లాంట్ యొక్క ఆపరేషన్,మెయింటనెన్స్ వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అలానే ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయబడిన నీటిని పరీక్ష చేసే లేబొరేటరీ ని పరిలించారు. అనంతరం కమీషనర్ గుత్తికొండ వారి పాలెం వద్ద గల వేస్ట్ డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిసలించి, అక్కడ ఉన్న చెత్తను విండ్రో కంపోస్ట్ పద్ధతి ద్వారా ఎరువుగా మార్చే ప్రాంతాన్ని పరిశీలించారు. అలానే డంపింగ్ యార్డ్ లోపల కూడా ఉన్న వాహనాల రాకపోకలు సులువుగా సాగించే విధముగా మార్గమును ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారిని ఆదేశించారు. అలానే



రోజుకు ఎన్ని వాహనములు చెత్తను డంప్ చేస్తున్నాయో సూచించే లాగ్ బుక్ ని పరిశీలించి ఇంకను మరికొన్ని వివరములు అందులో పొందుపరిచేల చర్యలు తీసుకోమని సంబంధిత ఇంజనీర్ కి సూచించారు. బయో గ్యాస్ ప్లాంట్‌కు నగర పాలక సంస్థ వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. కమీషనర్, సంతపేట పరిధిలోని నాటు బాబు రావు గారి పార్క్ ని సందర్శించి, పార్కులో గల మొక్కలను ట్రిమ్ చేయాలి అని, అలానే పార్క్ లో ఉన్నటు వంటి ఖాళీ వాటర్ బాటిల్స్ ని వెంటనే తీసివేయాలి అని వాచ్మెన్ కి ఆదేశాలు ఇచ్చారు. అలానే పార్క్ ముందు ఓపెన్ చేసిన కల్వర్ట్ ని పరిశీలించి, వెంటనే ఆ కల్వర్ట్ ని తిరిగి కట్టేలా చూడాలి అని ఏఈకి ఆదేశాలు ఇచ్చారు. అలానే కాలువల పక్కన పేరుకుపోయిన మట్టిని తొలగించకుండా ఉనందుకు సచివాలయ సానిటరీ సెక్రటరీ ,శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. అలానే పశువుల హాస్పిటల్ నుంచి కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించేవిదంగా చర్యలు తీసుకోవాలి సచివాలయ ప్లానింగ్ సెక్రెటారీ , టౌన్ ప్లానింగ్ విభాగం వారికి ఆదేశాలు ఇచ్చారు. ఈ రోజు పర్యటన లో కమీషనర్ గారితో పాటు, నగర పాలక సంస్థ ఎంఈ , నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ , సానిటరీ సూపెర్వైజర్ ,ఏఈ , 4వ సానిటరీ డివిజన్ ఇన్స్పెక్టర్ ,సంతపేట సచివాలయ ప్లానింగ్ ,శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# మునగాకు లాభాలపై అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 18)

కంభం పట్టణంలోని అంగనవాడి సెంటర్ నెంబర్ 8 నందు అంగన్వాడి సూపర్వైజర్ వి. చెంచులక్ష్మి ఆధ్వర్యంలో మునగాకువంటకాలు తయారు చేసి తల్లులకు గర్భవతులకు, బాలింతలకు, మునగాకు వంటకాల గురించి చెప్పడం జరిగింది. మునగాకు లో వుండె పోషకాల గురించి వివరించడం జరిగింది. మునగాకుతో300 రకాల రోగాలను అరికట్టవచ్చు. ప్రాణాంతకమైన క్యాన్సరు తగ్గించే శక్తి మునగాకు వుంది.క్యారెంట్ తింటే వచ్చి విటమిన్ మునగాకు తినడం వలన 10 శతం ఎక్కువగా వుంటుంది. ఒక నిమ్మకాయతినడంవలనఏ వచ్చి విటమిన ఏ' మునగాకు తినడం వలన 5 రెట్లు ఎక్కువగా వుంటుంది. పాలల్లో ఉండే క్యాల్షియం 17 రెట్లు ఎక్కువ క్యాల్షియం మునగాకు లో ఉంటుంది. పెరుగు తినడం వలన వచ్చె ప్రోటీన్ కన్న మునగాకులి 8 రెట్లు ఎక్కువ ఉంటుంది. అరటి పండు తింటె వచ్చి పొటాషియం కన్ని ఎండిన మొనగాకులో 15 శాతం ఎక్కువగా ఉంటుంది మునగాకు తినడంవలన రక్త హీనత, షుగర్ కంట్రోల్‌లో వుంటాయి. ఎముకలు బలంగా ఉంటాయి ఈ కార్యక్రమంలో పలు అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల భారాలకు వ్యతిరేకంగా సిపిఎం నాయకుల నిరసన

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 18)



మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి 4 త్రైమాసికాల 8,114 కోట్ల రూపాయల ఎఫ్‌పిపిసిఎ (ఇంధన సర్దుబాటు చార్జీలు)ప్రతిపాదనలను అనేక నెలల క్రితమే విద్యుత్ నియంత్రణ మండలికి పంపినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల ముందు వీటిపై ప్రజాభిప్రాయం తీసుకోకుండా జాప్యం చేయడంసరికాదని, విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా శుక్రవారం ఉదయం 12 గంటలకు నాయుడుపేట ఎస్.పి.డి సి.ఎల్ కార్యాలయం వద్ద నాయుడుపేట పట్టణ సిపిఎం కార్యదర్శి ఎస్ మహేష్ బాబు ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయుడుపేట కార్యదర్శి మహేష్ బాబు ముకుంద మాట్లాడుతూ వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన మండలి ట్రూఅప్ చార్జీలపైనిర్ణయం తీసుకోకుండా ఇప్పటివరకు కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు.నిబంధనలకువిరుద్ధంగా హిందూజా సంస్థకు (హెచ్ఎన్‌పిసిఎల్) రూ.1,234.68 కోట్లువిద్యుత్ సంస్థలు చెల్లించడం అన్యాయం అన్నారు.ఈ భారాన్ని కూడా ట్రూఅప్ ప్రతిపాదనలలో కలపడం శోచనీయంఅన్నారు.

ఈ అక్రమ చెల్లింపుపై మండలి ముందు సిపిఎం గతంలోపలుసార్లు లేవనెత్తినప్పటికీ, దీనిపై చర్చించడానికి మండలి నిరాకరించి, నేడు ట్రూఅప్ ప్రతిపాదనలో ప్రజల కళ్ళుగప్పే రీతిలో పొందుపర్చడం అన్యాయం అన్నారు.పంపిణీ సంస్థలు ట్రూఅప్ ప్రతిపాదనలపై సమాచారం ఇచ్చిన తర్వాత 8 నెలల పాటు మండలి స్పందించకుండా కాలయాపన చేయడం గర్హనీయం అన్నారు.తీవ్ర జాప్యం అనంతరం30.09.2024న 4 త్రైమాసికాల ప్రతిపాదనలపై నోటిఫికేషన్ విడుదల చేసి 12 పిటిషన్లపై ఒకేసారి హడావుడిగా విచారణ చేపట్టడం తగదన్నారు. 14 రోజుల్లో (ఈనెల 14వతేదీ నాటికి) అభ్యంతరాలు తెలపాలని, 3 రోజుల అనంతరం (ఈనెల 18న) బహిరంగ విచారణ చేస్తామని మండలి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు.అభ్యంతరాలు తెలిపిన అనంతరంపంపిణీ సంస్థలు సమాధానాలు, వివరణలు 3 రోజుల్లో పంపటం, వాటిని అధ్యయనం చేసిఅభ్యంతరాలు తెలిపిన సంస్థలు, పార్టీలు, వ్యక్తులు విచారణలో తమ అభిప్రాయాలుతెలపడం సంక్లిష్టమైన ప్రక్రియ అని తెలిపారు. ఈ నెలాఖరు నాటికి మండలి ఛైర్మన్, టెక్నికల్ సభ్యుడు పదవీకాలం పూర్తవుతున్న సమయంలో హడావుడిగా ఇటువంటి విచారణ చేపట్టడం హేతుబద్ధం కాదన్నారు.నియంత్రణ మండలి నిబంధనల స్ఫూర్తికి భిన్నంగా, ఏకపక్షంగా రూ.8,114 కోట్లు ట్రూఅప్ భారాలపై విచారణ ప్రక్రియ సాగించడం, దానిని మొక్కుబడి తంతుగామార్చడం తగదన్నారు. ఈప్రతిపాదనలపై సిపిఐ(యం) పేర్కొన్న అభ్యంతరాలను దృష్టిలోఉంచుకొని బహిరంగ విచారణ ప్రక్రియలో తగు మార్పులు చేయాలన్నారు. విద్యుత్ చార్జీలు బారాలు తగించే వరకు సీపీఎం ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు వీరాస్వామి,మోహన్ ప్రతాప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి అఫ్రాష్ ఛాంపియన్షిప్ అవార్డు గెలుపొందిన వైనం మంత్రి డాక్టర్ స్వామి చేతుల మీదుగా అవార్డు అందజేత

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 18)

మండలంలోని మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి అఫ్రాఫ్ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ గేమ్‌లో కాంస్య పథకం సాధించడం ఎంతో సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి అఫ్రాఫ్ ని కొనియాడారు. అయితే గత వారం పాండిచ్చేరిలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం లో జరిగిన థర్డ్ ఫ్లోర్ కార్లింగ్ నేషనల్ ఛాంపియన్షిప్ 2024 లో సింగరాయకుడు చెందిన ఎస్కే ఖాదర్బాషా కుమారుడు అఫ్రాఫ్ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ గేమ్ లో కాంస్య పథకం సాధించడం ఎంతో గొప్ప విశేషమని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న అఫ్రాఫ్ ఏకంగా మన ప్రకాశం జిల్లాకి వన్నెతెచ్చాడని, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో చదువుతూ విద్యతో కుస్తీ పడుతూ అదే తరహాలో గేమ్స్ లో కూడా పోటీపడి నేషనల్ స్థాయి అవార్డు దక్కించుకోవడం ఎంతో శుభసూచకమని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ సూర్యారావు ప్రత్యేకంగా ఆ విద్యార్థి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మంత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా అఫ్రాఫ్ కి ప్రశంసా పత్రం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ సూర్యారావు సంతోషం వ్యక్తం చేశాడు. అవార్డు సాధించిన అఫ్రాఫ్ ని తీర్చి దిద్దిన కోచ్ జాషువాని కలెక్టర్ మంత్రి డాక్టర్ స్వామి, అలాగే శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణ సూర్యారావు ప్రత్యేకంగా కోచ్ కి అభినందనలు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ సింగరాయకొండ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి నేషనల్ స్థాయిలో అవార్డు సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణ సూర్యారావు తో పాటు ప్రజాప్రతినిధులు డాక్టర్ మంత్రి స్వామికలెక్టర్ ప్రత్యేకంగా హర్ష వ్యక్తం చేశారు.





# కట్టవలో పల్లె పండుగ కార్యక్రమం

## రూ.20 లక్షల సిసి రోడ్లు, సిసి డ్రేన్స్ కు భూమి పూజ





(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, అక్టోబర్ 18)

నూతనంగా ఏర్పడ్డ ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్స్, సి సి డ్రేన్స్, యుద్ధ ప్రాతిపదికన మొదలవ్వాలని ఉద్దేశంతో తీసుకొచ్చిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా తడ మండలం పంచాయతీలోని కట్టువ గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనా తో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పనులకు భూమి పూజ చేయడం జరిగింది. శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయ శ్రీ కృషితో మన మండలంలో రెండు కోట్ల రూపాయలకు సీసీ రోడ్లు మరియు డ్రేన్స్ మంజూరు కాబడినవి. వీటిలో భాగంగా ఈ దినమున పల్లె పండుగలు కార్యక్రమంలో 20 లక్షల రూపాయల పనులకు భూమి పూజలు నిర్వహించడం జరిగింది. స్థానిక నాయకులు ఎమ్మెల్యే, ఉపముఖ్య మంత్రి, ముఖ్యమంత్రి, గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాదులూరు గ్రామ సర్పంచి రామ్మూర్తి, మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# తోపుడుబండ్లు మున్సిపల్ కార్యాలయానికి తరలింపు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

ఒంగోలు నగరపాలక కమిషనర్ కే. వెంకటేశ్వరరావు ఆదేశాలతో ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ విద్యుత్తు భవనం వద్ద నుండి రోడ్డు పక్కన తోపుడుబండ్లపై వ్యాపారం చేసుకుంటున్న బండ్లను నగరపాలక సిబ్బంది తొలగించారు. కొన్ని తోపుడుబండ్లను మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. రోడ్డు పక్కన పొట్టకూటి కోసం అమ్ముకుంటున్న వారిని ఇబ్బంది పెట్టడం సరికాదని వ్యాపారస్తులు నగరపాలక సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మన్నేపల్లి వారి వివాహ వేడుకలో పాల్గొన్న వైసిపి ఇన్చార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 18)

కనిగిరి పట్టణం వైసిపి మహిళ నాయకురాలు నాగమణి తమ్ముడు, మన్నేపల్లి గురవయ్య ఎలిసెమ్మ ల కుమారుడు మన్నేపల్లి యేసు రత్నం వెడ్స్ లక్ష్మీదేవిల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చింతం శీను,వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్,అరుణోదర్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వైసీపీ నాయకుల గొబ్బెళ్ల శీను,రాజశేఖర్ రెడ్డి,చిన్ని కొండలు, పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# బైకులకు అధిక శబ్దం చేసే మాడిఫైడ్ సైలెన్సర్లుధ్వంసం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

### రణగొణ శబ్దాన్నిచ్చే సైలెన్సర్ అమర్చుకుని ప్రజలకు, తోటి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు
### బైకులకు అధిక శబ్దం చేసే మాడిఫైడ్ సైలెన్సర్ల లను రోడ్ రోలర్ తో ధ్వంసం
### విపరీతమైన ధ్వని పుట్టించే మాడిఫైడ్ సైలెన్సర్ల బైకర్లపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు
### ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలి
### ప్రకాశం జిల్లా ఎస్పీఏఆర్ దామోదర్

జిల్లాలోని శాంతిభద్రతలు, నేరాలు నియంత్రణ, వాహనదారుల ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చూడటమే లక్ష్యంగా ఒంగోలు టౌన్ పరిధిలో విపరీతమైన ధ్వని పుట్టించే సైలెన్సర్ల బైకర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. నెల రోజులో ఒంగోలు టౌన్ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ లు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి ద్విచక్ర వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్ల ద్వారా అధిక శబ్దం చేసే 515 సైలెన్సర్ లను వాటిని శుక్రవారం జిల్లా ఎస్పీ గారు ఒంగోలులోని అద్దంకి సెంటర్ వద్ద రోడ్ రోలర్ తో ధ్వంసం చేశారు.



నంబర్ ప్లేట్లు లేని, ఇర్రెగ్యులర్ నంబర్ ప్లేట్లు ఉన్న1050 గుర్తించి వాటి పై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘించి ద్విచక్ర వాహనాల కంపెనీ తయారీదారులు ఇచ్చిన సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దాన్నిచ్చే సైలన్సర్లతో ప్రయాణించే వాహనాలను ఉపేక్షించమన్నారు. బైకులకు విపరీత శబ్దాన్నిచ్చే సైలెన్సర్ అమర్చుకుని శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానా విధిస్తామని, వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లను విక్రయించే షాపుల యజమానులు, వాటిని బిగించే మెకానిక్ లపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బైకులకు కంపెనీలు నిర్ధేశించిన సైలెన్సర్స్ తీసివేసి వేరే సైలెన్సర్లను మార్చడం వలన ధ్వని, గాలి కాలుష్యం జరుగుతుందని, భారీ శబ్దాలను చేస్తున్న వాహనాల వల్ల గుండె జబ్బులు కలిగిన వారు, వృద్ధులు భయపడుతున్న పరిస్థితులు ఎదురవుతున్నాయని చెప్పారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, వాహనాలకు రణగొణ ధ్వనులు చేసే సైలెన్సర్ అమర్చుకొని ప్రజలకు, తోటి ప్రయాణికులకు అసౌకర్యం కల్గించకుండా బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు, ఓవర్ స్పీడ్, మాడిఫైడ్ సైలెన్సర్‌లు ఉన్న ద్విచక్ర వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. వాహనాల నెంబర్ ప్లేట్లు యంవి యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని, వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ ఇతర ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

## ఆత్మకూరులో సీసీ రోడ్లకు శంకుస్థాపన





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 18)

పల్లె పండుగ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు సారధ్యంలో ఉలవపాడు మండల పరిధిలోని ఆత్మకూరు పంచాయతీ మెయిన్ విలేజ్ లో శుక్రవారం రూ.20.34 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ నాళం గోవిందమ్మ, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లం కృష్ణమోహన్ మాజీ సర్పంచి అమరనేని రాములు, అమరనేని శ్రీహరి, గడ్డం వెంకటేశ్వర్లు, నాళం. బుజ్జి, టెక్నికల్ అసిస్టెంట్ కె. మల్లికార్జున, పంచాయతీ సెక్రెటరీ ఎల్. వినోద్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరిసరాలను దుర్గంధం చేస్తున్న ఏవీఎస్ లాడ్జి నిర్వాహకులు



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 18)

పెళ్లకూరు మండలంలోని తాళ్వా యిపాడు గ్రామం పరిధిలో నాయుడుపేట సరిహద్దును ఆనుకుని గోమతి సర్కిల్లో ఉన్న ఏవీఎస్ లాడ్జి వారు నిత్యం లెట్రిన్, బాత్రూం నీళ్లను చుట్టుపక్కల ప్లాట్లలో వదలడం వల్ల తాల్వాయిపాడు వెళ్లే దారి పక్కనే ఉన్నందువల్ల అటువైపుగా వెళ్లే ప్రజానీకం ఆ దుర్గంధవాసనకు విలవిలలాడిపోతున్నారు. ఇదే విధానం లాడ్జి ప్రారంభం నుంచి జరుగుచున్న సంబంధిత అధికారులు పట్టించుకోక, ఒకరి స్వార్థం కోసం వేల మంది ప్రజానీకాన్ని ఇబ్బంది పెడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి మరి.


## హాజీపురంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 18)

మండలంలోని హాజీపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడటం వలన భూమి కలుషితమైన పంటల దిగుబడి తగ్గుతుందని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా భూమి పోషకాలు పెరిగి పంటల దిగుబడి బాగా వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విఏఏలు రైతులకు కషాయాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకోవడానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.



## నేరాల నియంత్రణకు రాత్రి వేళ స్వయంగా తనిఖీలు

### ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### జిల్లా వ్యాప్తంగా కొత్త వ్యకులను, అనుమానితులను గుర్తించటకు పోలీసుల స్పెషల్ డ్రైవ్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

జిల్లాలోని శాంతిభద్రతల దృష్ట్యా, నేరాలు నియంత్రణకు రాత్రి వేళ జిల్లా కేంద్రంలో గస్తీ పర్యవేక్షించేందుకు స్వయంగా జిల్లా ఎస్పీ రాత్రి ఒంగోలులోని రామ్ నగర్, భాగ్యనగర్, మంగమూరు రోడ్డు, ఎన్ఎస్పీకెనాల్, త్రోవగుంట ,ముఖ్యమైన పలు ప్రదేశాలలోను జిల్లా ఎస్పీ సందర్శించి సిబ్బందికి , అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. వాహనాల తనిఖీలు నిర్వహించాలని, అనుమానితులు, గుర్తు తెలియని వ్యక్తులను నిలిపి వివరాలు తెలుసుకోవాలని, ఆధార్ కార్డులు పరిశీలించాలని, అనుమానితులను పోలీసుస్టేషన్ కు తరలించి విచారణ చేయాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఒంగోలు టౌన్ లో 35 టీములు, జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా హైవేలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, గ్రామ శివారులు, ఫ్లైఓవర్ల పక్కన నివసించే అనుమానితుల వ్యక్తులను మరియు కొత్త వ్యక్తులను విచారణ మరియు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. రాత్రి గస్తీ సమయంలో బీట్ లను తరుచుగా తనిఖీ చేస్తూ అధికారులు సిబ్బంది అప్రమత్తం చేస్తున్నారు. బీట్ సమయంలో ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ డివైస్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేశారు. ఇళ్లల్లో జరిగే దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టడుతున్నామన్నారు. వివాహాలు, పండుగలకు ఊరికి వెళుతున్న ప్రజలు విలువైన వస్తువులు, ఆభరణాలు ఇంట్లో పెట్టుకోకూడదు... బ్యాంకుల్లో సురక్షితం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఎవరికైనా అనుమానస్పద వ్యక్తులు ఉంటే వెంటనే డయల్ -112/100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియచేయాలని ఎస్పీ ప్రజలను కోరారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు డిఎస్పీలు,సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది ముఖ్యమైన ప్రదేశాలలో శాంతి భద్రతల దృష్ట్యా, నేరాల నియంత్రణకు, సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారు.

## వృత్తి జీవితంలో మరిన్ని పదోన్నతులుపొందాలి

### బదిలీపై వెళుతున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యం సులోచనకి

### ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, మినిస్ట్రియల్ స్టాఫ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 18)

సుధీర్ఘ కాలం పాటు జిల్లా పోలీసు కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా అత్యుత్తమ సేవలు అందించి సాధారణ బదిలీల్లో భాగంగా ఏపీఎస్పీ 9వ బెటాలియంకు బదిలీపై వెళుతున్న డీపీఓ యం.సులోచనని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ,పోలీస్ అధికారులు, మినిస్ట్రియల్ స్టాఫ్ శాలువ కప్పి సన్మానించి, జ్ఞాపికలు అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుమారు ఆరు సంవత్సరాలపాటు జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సేవలు అభినందనీయమని, జిల్లాలో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి అందవలసిన బకాయిలు, పదవీ విరమణ చెందిన సిబ్బందికి రావాల్సిన బెనిఫిట్స్ అందించడంలో గాని, మరణించిన సిబ్బంది యొక్క శాఖాపరమైన ప్రయోజనాలు వారి కుటుంబానికి అందజేయడంలో గాని ఎల్లవేళలా జాప్యం లేకుండా అందించడంలో కృషి చేశారని, ఎలక్షన్ సమయంలో బాగా విధులు నిర్వహించారన్నారు. బదిలీపై వెళ్లిన జిల్లాలో కూడా సిబ్బందికి ఉత్తమ సేవలు అందించాలని, వృత్తిజీవితంలో మరిన్ని పదోన్నతులు, పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, డీపీఓ నూతన ఏవోరామ్మోహన్, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఏఏవో ఉష్మాన్ భాషా, డీపీఓ సూపరింటెండెంట్‌లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## జీవో నెంబర్ 114 ప్రకారం తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలి



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 18)

చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్నఒప్పంద అధ్యాపకులు శుక్రవారం నాడు కళాశాలకు హాజరై పసుపు రిబ్బన్లు ధరించి, జీవో నెంబ ర్ 114 ప్రకారం తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని కూటమి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లేశ్వరరావు, సంధాని భాష, శ్రీధర్, సురేష్, యల్లయ్య, ప్రసాద్, సుబ్బారావు, కామాక్షమ్మ, నాగ మల్లేశ్వరమ్మ, సాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డిస్లెక్సియా అవర్నెస్ యంత కార్యక్రమం, అవగాహన ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 18)

మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు డిస్లెక్సియా అవర్నేష్ యంత అగాహన, ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు, నిర్థిష్ట అభ్యసన వైకల్యాలపై అవగాహన కలిగించారు. పిల్లల అభ్యసన పురోగతిని పెంచడం కోసం తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా సమన్వయ కర్త. ఎం. రమేష్ మాట్లాడుతూ డిస్లెక్సియా అనేది ఒక వయస్సు వారు సాధారణగా చదవడ గలిగిన దానికన్నా తక్కువగా చదివేలా చేసే ఒక లోపం. దీనిని 1960 వదశకం వరకు "వర్డ్ బ్లైండ్నెస్" అనేవారం. ఇది ఏర్పరు వుక్తులు వార్వారు స్థాయిలో ఉంటారు. అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం), ఎంఈఓలు రామదాస్నయక్, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్రెడ్డి, ఐఈఆర్పీలు లక్ష్మీదేవి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.